జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :05 పేజీలు 8 వెల : 5 ఆదివారం 28 సెప్టెంబర్ 2025

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489



వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు





భారీ బలప్రదర్శనలతో సాధించేదేముంది
ఆందోళన కలిగిస్తున్న వరుస ఘటనలు

# పర్యాటకంతో ఎన్నో దేశాలు అభివృద్ధి

## మనదేశంలో ఆకర్శణీయమైన పర్యాటక కేంద్రాలు
## ఏపిలో పర్యాటక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం
## పర్యాటకం గేమ్ ఛేంజర్ అన్న సిఎం చంద్రబాబు



విజయవాడ: ప్రస్తుతం కొన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలో టూరిజం కీలకంగా మారిందని, టూరిజాన్ని నమ్ముకునే అభివృద్ధి చెందుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. టూరిజం వల్ల ఏజెన్సీలోనూ అనేక మంది ఉపాధి పొందుతున్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చాం.. ఇది గేమ్ ఛేంజర్. పర్యాటక ప్రాజెక్టులకు ప్రత్యేక ప్యాకేజీలు, రాయితీలు ఇస్తున్నామని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ సదస్సులో సీఎం మాట్లాడారు. మా చిన్నప్పుడు గుడికి వెళ్లడమే టూరిజం అనుకునేవాళ్లం. పర్యాటకం విషయంలో ప్రజల ఆలోచనలు మారాయి. ఆ ఇజం.. ఈ ఇజం లేదు.. ఇప్పుడు ప్రతిచోటా టూరిజం. ప్రపంచంలో ఎక్కువ మంది టూరిస్టులు భారత్ నుంచే వెళ్తున్నారు. మన దేశంలో ఉన్న పర్యాటక కేంద్రాలు ప్రపంచంలో మరెక్కడా లేవు. దేశీయ పర్యాటకులను ఆకర్షిస్తే చాలు.. వివిధ రకాల ఆదాయం వస్తుంది. అందరితో చర్చించి మెరుగైన టూరిజం పాలసీ తీసుకొచ్చాం. పర్యాటక కేంద్రాల్లో పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాలు జరిగేలా చూడాలి. పర్యాటకులు కొన్ని రోజులు ఉండేలా చూడాలి. ఇప్పుడు వెల్‌నెస్ సెంటర్లకు డిమాండ్ పెరుగుతోంది. పర్యాటక కేంద్రాలను బాగా మార్కెటింగ్ చేసుకోవాలన్నారు. కూచిపూడి, కొండపల్లి, ఏటికొప్పాకను అభివృద్ధి చేస్తాం. గండికోట, అరకులో ఉత్సవాలు నిర్వహించాం. దసరా అంటే కోల్‌కతా, మైసూరే కాదు.. విజయవాడ కూడా గుర్తుకు రావాలి. దేశంలోనే నెంబర్ వన్ సిటీ–గా విజయవాడ నగరం మారతుంది. రాయలసీమలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నాం. మనకు తిరుపతి, శ్రీశైలం, మంత్రాలయం, కాణిపాకం శ్రీకాళహస్తి ఉన్నాయని సీఎం వివరించారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ హోమ్ స్టే పోర్టల్‌ను సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్, సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే బోండా ఉమా తదితరులు పాల్గొన్నారు. ఏపీలో పర్యాటక రంగానికి స్వర్ణ యుగం లాంటి దశ, దిశను సీఎం చంద్రబాబు కల్పిస్తున్నారని మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. 15 నెలల కాలంలో పర్యాటక రంగానికి పూర్వ వైభవం వచ్చిందని ఉద్ఘాటించారు. శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఏపీ కార్వాన్ టూరిజం బస్సులను పరిశీలించారు సీఎం. బస్సులో ఉన్న సౌకర్యాలు, వసతులు గురించి సీఎంకు వివరించారు అధికారులు. బస్సులో డైనింగ్ తరహా ఏర్పాట్లు– కూడా ఉంటే బాగుంటుందని సూచించారు సీఎం. ప్రజల అభిప్రాయాలను కూడా తీసుకుని.. అవసరమైతే మార్పులు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రకృతి అందాలను అభివృద్ధి చేయడం ద్వారా నేడు అద్భుతమైన ప్రదేశాలుగా మారాయని వివరించారు. పర్యాటక రంగంలో సుస్థిరమైన మార్పు వచ్చిందని చెప్పడానికి ఏపీ ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. క్యాపిటల్, సోషలిజం, కమ్యూనిజం గురించి చాలా మంది మాట్లాడతారని.. కానీ వాటి గురించి మనకు వద్దని.. మనం టూరిజం గురించి మాట్లాడదామని పిలుపునిచ్చిన ఏ–కై–క నాయకులు చంద్రబాబు అని గుర్తుచేశారు మంత్రి కందుల దుర్గేష్. చంద్రబాబు కారణంగా నేడు రూ.10,644 కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కూడా పర్యాటక రంగానికి నిధులు ఇచ్చి సహకరిస్తుందని తెలిపారు. నేడు కొత్త కొత్త పాలసీల విధానాలను తెచ్చి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేస్తూ.... సరికొత్త పర్యాటక ప్రాంతాలను ఆవిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు.

కార్వాన్ టూరిజం బస్సుల ప్రత్యేకతలను ఇప్పుడు అందరూ చూశారని తెలిపారు. పర్యాటక శాఖలో ఉన్న అధికారుల టీమ్ సమష్టిగా పని చేస్తూ మంచి ఫలితాలను సాధిస్తున్నారని ప్రశంసించారు. తమ వెనుకాల చంద్రబాబు ఉంటూ.. ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్నందుకు ఆయనకు పర్యాటక శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు మంత్రి కందుల దుర్గేష్. ప్రపంచ పర్యాటక దినోత్సవం.. ఇదే రోజు 2000 సంవత్సరంలో చంద్రబాబుతో కలిసి ఆయన ఆలోచనలు పంచుకున్నానని ఐఏఎస్ అధికారి అజయ్ జైన్ గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత నేడు మళ్లీ టూరిజం కొత్త పాలసీని ఏపీలో అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు.

# ర్యాలీలతో ప్రాణాలు తీసేస్తున్న నేతలు

చెన్నై: కరూర్ తొక్కిసలాట ఘటనలో క్షతగాత్రుల్లో ఇంకా పదుల కొద్దీ చావుతో కొట్టుమిట్టాడుతున్నారు. మృతుల సంఖ్య భారీగా పెరిగేలా కనిపిస్తోంది. దేశ చరిత్రలో ఓ రాజకీయ పార్టీ ర్యాలీకి వెళ్లి ఇంత మంది చనిపోవడం ఇదే మొదటిసారి కావచ్చు. ఈ నడుమ చాలా తొక్కిసలాటలు జరుగుతున్నాయి. మొన్నటికి మొన్న ఆర్సీబీ పరేడ్ లో తొక్కిసలాటలో 11 మంది చనిపోయారు. అంతకు ముందు పుష్ప–2 ప్రీమియర్స్ కు వెళ్లి రేవతి అనే మహిళ చనిపోయారు. ఆమె కొడుకు ఇంకా బెడ్ మీద నుంచి లేవట్లేదు. జగన్ ర్యాలీలో సైతం ఓ వ్యక్తికారుకింద పడి చనిపోయారు. ఇక సినిమా ఈవెంట్లకు వెళ్లి ఎవరో ఒకరు చనిపోతున్న ఘటనలు లెక్కే లేదు. తొక్కిసలాట ఎక్కడ జరిగినా సరే.. అక్కడ చనిపోయేది మాత్రం సామాన్యులే. సినిమా ఈవెంట్ అయినా.. క్రికెట్ పరేట్ అయినా.. రాజకీయ సభ అయినా సరే.. చనిపోయేది మాత్రం సాధారణ అభిమానులే. హీరోలు, రాజకీయ నాయకులు, క్రికెటర్లు అందరూ బాగానే ఉంటారు. చనిపోయేది వాళ్ల కోసం వెళ్లిన సాధారణ ప్రేక్షకులే. ఒక ఈవెంట్ నిర్వహిస్తున్నప్పుడు ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎంత మంది వస్తారు.. అసలు అక్కడ అంత పెద్ద సభ ఏర్పాటు– చేయొచ్చా లేదా.. పోలీసుల సలహాలు ఏంటి అనేవి పాటించాలి కదా. కానీ ఎవరూ పాటించరు. తమ బల ప్రదర్శన చూపించుకోవాలి.. దాన్ని మీడియాలో, సోషల్ మీడియాలో హైలెట్ చేసుకోవాలనే తాపత్రయమే తప్ప.. అభిమానులకు ఇబ్బంది అవుతుందనే విషయం కూడా ఆలోచించట్లేదు. ఆర్సీబీ పరేడ్ కు ఎంత మంది వస్తారనే సమాచారం లేకుండానే పరేడ్ నిర్వహించారు.

ఇప్పుడు విజయ్ ఎంత మంది వస్తారనే సమాచారం లేకుండానే ర్యాలీ చేశారా..

తెలిసి కూడా కావాలనే చేస్తున్నారా. ఇదంతా ఎందుకు చేస్తున్నారు.. ఎవరి కోసం చేస్తున్నారు. ప్రజల ప్రాణాల మీదకు వచ్చే ఇలాంటి ర్యాలీలు పెద్ద ఎత్తున నిర్వహించడం అవసరమా. తొక్కిసలాట ఘటనలు జరుగుతున్నప్పుడు ఆ మాత్రం జాగ్రత్త పడకపోతే ఎలా. అభిమానుల ప్రాణాలంటే మరీ అంత చులకన అయిపోయారా అన్న విమర్శలు వస్తున్నాయి, కొన్ని సార్లు పోలీసులు వద్దని హెచ్చరికలు చేసినా వినట్లేదు.



2లో..

## తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

ఎన్నో పర్యాకట కేంద్రాలు ఉన్నాయి
శాంతిభద్రతల విషయంలోనూ ముందున్నం
ప్రపంచ నగరాలతో పోటీపడుతున్న హైదరాబాద్
టూరిజం కంక్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



2లో..

## నేడు గ్రూప్-2 ఫలితాలు విడుదల



2లో..

## ఎంజిబిఎస్ నుంచి బస్సుల నిలిపివేత

ఉప్పల్, జెబిఎస్, ఆరాంఘర నుంచి సర్వీసులు
ఎక్స్ వేదికగా ఎండి సజ్జన్నార్ వెల్లడి



2లో..

## కొడంగల్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

వచ్చే ఎన్నికల్లోరేవంత్ కొడంగల్ పోటీ అనుమానమే
బిఆర్ఎస్‌లో చేరిన పలువురితో కెటిఆర్




2లో..

## బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దు

బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు అడ్డుకోవద్దు
మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

## టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

31మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు
మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు
క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
ఘటనపై సిఎం స్టాలిన్ ఆగ్రహం..సహాయక చర్యలకు ఆదేశం
ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి



2లో..



2లో..

## భారీ వర్షాలతో ఉప్పొంగుతున్న కృష్ణాగోదావరులు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం






## కొడంగల్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ- చేయరంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవుతుందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారంకేటీఆర్ సమక్షంలో కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారన్నారు. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ బంద్ చేస్తారంటూ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువ కొడంగల్ ప్రజలకే తెలుసన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన కొడంగల్ భూములను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించారని మండిపడ్డారు. 'కొడంగల్ రేవంత్ రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్ చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుపోతుంది. తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. కొడంగల్‌కు తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టు-కుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారు' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

కమిషన్ల కోసమే రేవంత్ మూసీ ప్రాజెక్టు చేస్తానంటు-న్నారని మాజీ మంత్రి కేటీ-ఆర్ ఆరోపించారు. రూ.16వేల కోట్లతో అయిపోయే దానికి లక్షా 50 వేల కోట్లు ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. ఎ÷-లాన్ ప్రకారమే ఎంజీబీఎస్ బస్టాండ్‌ను ముంచారని ఫైర్ అయ్యారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు- తెరిచారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిందని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో పొంగులేటి, మెగా కృష్ణారెడ్డికి దోచి పెడుతున్నారని ఆరోపించారు.

## బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దు

హైదరాబాద్: బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న తమ సంకల్పానికి ఎవరూ అడ్డుపడ వద్దని ఆయన కోరారు. పది శాతం ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ఎవరూ వ్యతిరేకించ లేదని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ గుర్తు చేశారు. బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లకు ఎటు-వంటి నష్టం జరగదని అన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల సర్వే నిర్వహించిందని ఆయన తెలిపారు. కుల గణన సర్వే ఆధారంగా ఎవరెంత ఉన్నారో తెలుసుకుని రిజర్వేషన్లు అమలు చేయడానికి సబ్ కమిటీ- వేసి నలభై రెండు శాతం రిజర్వేషన్లు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నదని, ఆ తర్వాత అసెంబ్లీ, కౌన్సిల్‌లో చర్చించి అన్ని పార్టీల మద్దతు కూడగట్టామని అన్నారు. దానిని గవర్నర్‌కు పంపించడం జరిగిందని, గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఆమోదించిన బిల్లులు మూడు నెలల పాటు- పెండింగ్‌లో ఉంటే ఆ తర్వాత వాటిని చట్టాలుగా అమలు చేసుకోవడానికి వీలు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమిళనాడులో అరవై శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. చట్టాలు, న్యాయాల పట్ల తమకు గౌరవం ఉందన్నారు. బిసిలకు ప్రభుత్వం అండగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

## నేడు గ్రూప్-2 ఫలితాలు విడుదల

హైదరాబాద్: తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులకు శుభవార్త వచ్చింది.. గ్రూప్-2 ఫలితాలు విడుదలు ముహూర్తం ఖరారైంది. ఆదివారం గ్రూప్-2 ఫలితాలు విడుదల కాబోతున్నాయి. 783 పోస్టుల తుది ఫలితాలను ఆదివారం మధ్యాహ్నం రిలీజ్ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. దసరా పండుగలోపే తుది ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం



హైదరాబాద్: తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ-పడుతోంది. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు-, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు.హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ- వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ - టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ- కాదు.. ఒరిజినల్ సిటీ-. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ లో రక్షణ శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ లో 15 వేలకోట్ల పెట్టు-బడులు అభినందనీయమని.. టూరిజం మినిస్టర్ జూపల్లిని అభినందిస్తున్నానని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ అద్భుతమైన రాష్ట్రం. రెండు జీవనదుల మధ్య ఉన్న దక్కన్ పీఠభూమి. గలగలపారే జీవనదులు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలతో కూడిన అటవీ ప్రాంతం. పర్యాటకులకు తెలంగాణ పరిసర ప్రాంతాలు స్వర్గసీమ లాంటివి. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్న రాష్ట్రమిది. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్రసమితి టూరిజంపై దృష్టి సారించకుండా, ఈ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచపటం మీదకు తీసుకెళ్లకుండా, పర్యాటకులను ఆకర్షించకుండా గాలికి వదిలేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట



చెన్నై:తమిళనాడులో గోరం జరిగింది. టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 31 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కరూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో పలువురు చిన్నారులు ఉన్నట్టు స్థానిక ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అనుకున్న సమయానికి ఆరు గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు విజయ్ చేరుకోవడంతో ఆయనను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నట్టు-తెలుస్తోంది. రాత్రి 7:45 గంటలకు ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. ర్యాలీలో 30,000 మందికి పైగా జనం పాల్గొన్నట్టు- చెబుతున్నారు. విజయ్‌ను చూసేందుకు ఒక భవంతి పిట్టగోడపై పలువురు చేరడంతో పిట్టగోడ కుప్పకూలిందని, దీంతో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. దీంతో కొంత గందరగోళం, తొక్కిసలాట జరిగిందని తెలుస్తోంది. దీంతో విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. వేదిక పైనుంచి తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో పాల్గొనేందుకు కరూర్‌కు మధ్యాహ్నం రావాలల్సి ఉంది. ఆలస్యంగా రావడంతో ఉదయం నుంచి వేచిచూస్తున్నజనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట చోటు-చేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 31 మంది మృతి చెందినట్టు- సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు-తెలుస్తోంది. వీరిలో పార్టీ కార్యకర్తలతోపాటు ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పదివేల మందితో ర్యాలీకోసం టివికె అనుమతి తీసుకుంది. అయితే కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు. జనం భారీగా తరలిరావడంతో అంబులెన్స్‌లు వెళ్లడానికి కూడా దారిలేకుండా పోయింది. ఈ క్రమంలో తోణ సాయం అందక పలువురు మరణించారు. తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇదిలావుటే పరిస్థితిని సమీక్షించేందుకు నేడు కరూర్‌కు సిఎం స్టాలిన్ రానున్నారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు









**తిరుమల:** శ్రీవారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ఉదయం కల్పవృక్ష వాహన సేవ నిర్వహించారు. ఛర్నాకోల్ చేతబట్టి రాజమన్నార్ రూపధారిగా దేవదేవుడు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. రాత్రి 7గంటల వరకు సర్వభూపాల వాహనసేవ నిర్వహించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం ఉదయం కల్పవృక్ష వాహన సేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. 'వైదిక విజ్ఞానం' 'జానపదుల ఆధ్యాత్మికత' 'ఆనంద నిలయం' పుస్తకాలను తిరుమల వేదికగా అందుబాటులోకి తీసుకొచ్చారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి ఆలయంలో డ్రైఫ్రూట్లు-, రోజామాలల అలంకారంతో స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు.



# సూచీల వరుస ర్యాలీకి బ్రేక్

దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. లాభాల్లో ప్రారంభమైన సూచీలకు చివరికి నష్టాల్లోకి జారుకున్నాయి. దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. లాభాల్లో ప్రారంభమైన సూచీలకు చివరికి నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలకు తోడు రియల్టీ, ఆయిల్‌అండ్ గ్యాస్, హెల్త్‌కేర్ రంగ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొనడంతో సూచీలు చివరకు నష్టాలను ఎదుర్కొన్నాయి. వారాంతపు ట్రేడింగ్‌లో ఒక దశలో 400 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 329.92 పాయింట్లు నష్టపోయి 76,190.46 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 113.15 పాయింట్లు కోల్పోయి 23,092.20 వద్ద పరిమితమైంది. మొత్తంమీద ఈవారంలో సెన్సెక్స్ 428.87 పాయింట్లు, నిఫ్టీ 111 పాయింట్లు కోల్పోయాయి. 30 షేర్ల ఇండెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో, టాటా మోటర్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, రిలయన్స్, ఎల్‌అండ్‌టీ, ఉల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్‌లు నష్టపోయాయి. కానీ, హెచ్‌యూఎల్, టెక్ మహీంద్రా, నెస్లె, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్‌లు లాభాల్లో ముగిశాయి.

# పద్దులో పన్నెంత?

బడ్జెట్‌కు వేళైంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కొత్త పద్దును ప్రవేశపెట్టనున్నారు.

బడ్జెట్‌కు వేళైంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కొత్త పద్దును ప్రవేశపెట్టనున్నారు. అయితే కొన్నేండ్లుగా వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) చెల్లింపుదారులకు బడ్జెట్ ఊరించి ఉసూరుమనిపిస్తూనే ఉన్నది. దీంతో ఈసారి పద్దులోనైనా మోదీ సర్కారు ఊరటనిస్తుందా? ముఖ్యంగా పాత పన్ను విధానం కింద సెక్షన్ 80లోని వివిధ క్లాజ్‌ల ద్వారా వర్తించే పన్ను మినహాయింపు పరిమితుల్ని పెంచుతారా? అన్నది మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది.

దేశ ప్రజల పొదుపు, పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఆదాయ పన్ను శాఖ.. సెక్షన్ 80లోని వివిధ క్లాజ్‌ల కింద పన్ను మినహాయింపుల్ని కల్పిస్తున్నది. వ్యక్తులు, హిందూ అవిభా జ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్) వీటిని అధికంగా క్లెయిం చేసుకోవచ్చు. వార్షిక ఆదాయానికి సంబంధించి ఐటీ రిటర్నులు దాఖలు చేసేటప్పుడు ఆయా సెక్షన్ల కింద పన్ను మినహాయింపుల్ని తీసుకోవచ్చు. వాటిని పరిశీలిస్తే..

ట్యాక్స్‌పేయర్లు రకరకాల పన్ను మినహాయింపులను సెక్షన్ 80సీ కింద కోరవచ్చు. వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాల (హెచ్‌యూఎఫ్)వారు అర్హులు. ఏటా రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపును అందుకోవచ్చు. ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీములు, పీపీఎఫ్/ఎస్‌పీఎఫ్/ఆర్‌పీఎఫ్, జీవిత బీమా ప్రీమియం చెల్లింపులు, గృహ రుణం అసలు, ఎస్ఎస్‌వై, ఎన్ఎస్‌సీ, ఎస్‌సీఎస్ఎస్ వంటి పథకాలకూ వర్తిస్తుంది. అలాగే 80సీసీసీ, 80సీసీడీ(1), 80సీసీఈ, 80సీసీడీ(1బీ), 80సీసీడీ(2) కింద కూడా క్లెయింలు చేసుకోవచ్చు.


వ్యక్తిగత, భాగస్వామి-పిల్లల కోసం తీసుకునే ఆరోగ్య బీమా కోసం ఏటా 25,000 వరకు సెక్షన్ 80డీ కింద పన్ను మినహాయింపును కోరవచ్చు. ఒకవేళ ట్యాక్స్‌పేయర్ వయసు 60 ఏండ్లు దాటితే ఇది రూ.50,000గా ఉన్నది. ఇక తల్లిదండ్రుల కోసం తీసుకునే ఆరోగ్య బీమాకూ మరో రూ.25,000 వరకు పన్ను మినహాయింపును అందుకోవచ్చు. తల్లిదండ్రుల వయసు 60 ఏండ్లు దాటితే ఈ ప్రయోజనం రూ.50,000. మొత్తంగా ఆరోగ్య బీమాలకు చేసే చెల్లింపుల్లో గరిష్ఠంగా ఏటా లక్ష రూపాయలదాకా పన్ను మినహాయింపులు తీసుకోవచ్చు. అలాగే 80డీడీ కింద ట్యాక్స్‌పేయర్స్ తమపై ఆధారపడిన దివ్యాంగుల వైద్య చికిత్సకు చేసే చెల్లింపులకుగాను ఏటా రూ.1.25 లక్షలదాకా పన్ను మినహాయింపును అందుకోవచ్చు. ట్యాక్స్‌పేయర్స్ వ్యక్తిగతంగా తీసుకునే వైద్య చికిత్స ఖర్చులకూ సెక్షన్ 80డీడీబీ కింద లక్ష రూపాయల వరకు క్లెయిం చేసుకోవచ్చు.

దేశ, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి తీసుకున్న విద్యా రుణంపై చెల్లించే మొత్తం వడ్డీకి వ్యక్తిగత ఆదాయ పన్నులో సెక్షన్ 80ఈ కింద మినహాయింపు తీసుకోవచ్చు.

రుణంపై మొదటిసారి ఇల్లు కొన్నవారికి వర్తిస్తుంది. సెక్షన్ 80ఈఈఏ కింద గృహ రుణంపై చెల్లించే వార్షిక వడ్డీ మొత్తాల్లో రూ.1.5 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపును కోరవచ్చు. సెక్షన్ 24 కింద ప్రస్తుతమున్న రూ.2 లక్షల పన్ను మినహాయింపునకు ఇది అదనం. ఇక సెక్షన్ 80 ఈఈ కూడా ఉన్నది. అం దులో రూ.50,000 వరకే మినహాయింపును పొందేవారు. 2019 బడ్జెట్‌లో సెక్షన్ 80ఈఈఏను పరిచయం చేశారు.

విద్యుత్తు ఆధారిత వాహన (ఈవీ) కొనుగోలుదారులకు ఇది వర్తిస్తుంది. వాహన రుణంపై చెల్లించే వడ్డీలో సెక్షన్ 80ఈఈబీ కింద ఏటా రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపును అందుకోవచ్చు.

సామాజిక బాధ్యతతో చేసే విరాళాలపై పన్ను మినహాయింపును సెక్షన్ 80జీ ద్వారా అందుకోవచ్చు. విరాళాలనుబట్టి పూర్తిగా లేదా సగం మేరకు పన్ను మినహాయింపును తీసుకోవచ్చు. ఇక సెక్షన్ 80జీజీబీ కింద రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాలపై కంపెనీలు




పన్ను మినహాయింపుల్ని క్లెయిం చేసుకోవచ్చు. అలాగే సెక్షన్ 80జీజీసీ కింద రాజకీయ పార్టీలకు ఇచ్చిన విరాళాలపై వ్యక్తులు క్లెయిం చేసుకోవచ్చు.

అద్దె ఇంట్లో నివసిస్తున్నా తమ జీతాల్లో హౌజ్ రెంట్ అలవెన్స్ (హెచ్‌ఆర్‌ఏ)ను పొందలేకపోతున్న ఉద్యోగులు.. సెక్షన్ 80జీజీ కింద పన్ను మినహాయింపును క్లెయిం చేసుకోవచ్చు. నెలకు రూ.5,000 చొప్పున ఏడాదికిగాను తమ వార్షిక ఆదాయంలో గరిష్ఠంగా రూ.60,000 వరకు పన్ను మినహాయింపును ఫారం 10 బీఏ ద్వారా కోరవచ్చు.

పేటెంట్ హక్కుల కింద రాయల్టీని పొందినప్పుడు సెక్షన్ 80ఆర్‌ఆర్‌బీ ద్వారా రూ.3 లక్షలదాకా పన్ను మినహాయింపుల్ని కోరవచ్చు. కాపీరైట్ లేదా రాయల్టీ ద్వారా పొందే ఆదాయంపై రచయితలు సెక్షన్ 80క్యూక్యూబీ కింద పన్ను మినహాయింపుల్ని కోరవచ్చు.

పొదుపు ఖాతాలపై వడ్డీ విషయంలో వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు సెక్షన్ 80టీటీఏ కింద ఏటా గరిష్ఠంగా రూ.10,000 వరకు పన్ను మినహాయింపును కోరవచ్చు.

60 ఏండ్లు, ఆపై వయసుగల సీనియర్ సిటిజన్లు తమ డిపాజిట్ల నుంచి పొందే వడ్డీ ఆదాయంపై సెక్షన్ 80టీటీబీ కింద ఏటా గరిష్ఠంగా రూ.50,000 వరకు పన్ను మినహాయింపును పొందవచ్చు.

భౌతిక, మానసిక సమస్యలతో బాధపడేవ్యక్తులకు సెక్షన్ 80యూ కింద తీవ్రతనుబట్టి రూ.75,000-1,25,000 వరకు పన్ను మినహాయింపును కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. అయితే వైద్యుల ధృవీకరణ తప్పనిసరి.

ఈ సెక్షన్లపైనే గురి..

ప్రధానంగా సెక్షన్ 80సీ, డీ, ఈఈఏ, ఈఈబీ, జీజీ, టీటీబీల కింద ఐటీ మినహాయింపు పరిమితుల్ని పెంచాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. పెరిగిన ఖర్చులు, ద్రవ్యోల్బణం దృష్ట్యా ఈసారి బడ్జెట్‌లో ఊరటనివ్వాలని వేతన జీవులు, వ్యక్తిగత ట్యాక్స్‌పేయర్లు, సీనియర్ సిటిజన్లు కోరుతున్నారు. దీనివల్ల పొదుపు పథకాల్లో పెట్టుబడులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బీమా వంటివి అందరికీ ఆకర్షణీయంగా మారుతాయని నిపుణులు కూడా పేర్కొంటున్నారు. నిజానికి కరోనా దెబ్బకు కుప్పకూలిన దేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నది. కానీ రూపాయి విలువ పతనం, తయారీ రంగం డీలా, ద్రవ్యోల్బణం విజృంభణ, అధిక వడ్డీరేట్ల కారణంగా ఆయా రంగాల్లో నిస్తేజం ఆవరించింది. దీంతో వినిమయ శక్తి పెరిగేలా ఆదాయ పన్ను రేట్లలో, శ్లాబుల్లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు. అయితే పాత, కొత్త పన్ను విధానాలను తీసుకొచ్చిన మోదీ సర్కారు.. కొత్త పన్ను విధానానికే మెరుగులు దిద్దుతున్నదికానీ.. పాత పన్ను విధానాన్ని పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. మరి ఈసారైనా ఈ విమర్శలు ఆగేలా నిర్ణయాలు ఉంటాయా? ఉండవా? అన్నది వేచిచూడాల్సిందే.

# గ్రాన్యూల్స్ లాభం 118 కోట్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను రూ.118 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది గ్రాన్యూల్స్ ఇం డియా. 2023-24 ఏడాది ఇదే త్రైమాసిక ంలో నమోదైన రూ.126 కోట్ల లాభంతో పోలిస్తే 6 శాతం తగ్గినట్లు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను రూ.118 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది గ్రాన్యూల్స్ ఇం డియా. 2023-24 ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.126 కోట్ల లాభంతో పోలిస్తే 6శాతం తగ్గినట్లు బీఎస్ ఈకి సమాచారం అందించింది. ఏడాది క్రితం రూ.1,156 కోట్లుగా ఉన్న సంస్థ ఆదాయం ఈసారి త్రైమాసికంలో రూ. 1,138 కోట్లకు తగ్గినట్లు పేర్కొం ది. ఈ సందర్భంగా కంపె నీ సీఎండీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..ఉత్తర అమెరికా నిరా శాజనక పనితీరు కనబరిచినప్పటికీ లాభాలను నమోదు చేసుకున్నట్లు చెప్పారు. గతేడాది సెప్టెంబర్‌లో అమెరికా నియం త్రణ

మండలి హైదరాబాద్‌లో ఉన్న ప్లాంట్‌లో తనిఖీలు చేసి పలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఉత్పత్తిని నిలిపివేసిన ట్లు, మళ్లీ అక్టోబర్‌లో తిరిగి ప్రారంభించడం ఆర్థిక ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపిందన్నారు.



# మధ్యప్రదేశ్‌లో మద్యం బంద్..

మతపరమైన ప్రదేశాల్లో మద్యంపై నిషేధం విధిస్తూ మధ్య ప్రదేశ్ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కొత్త ఎక్సైజ్ పాలసీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఈ నిర్ణయం కూడా అమలు అవుతుందని బిజెపి సర్కారు స్పష్టంగా పేర్కొంది. వీటిలో ఉజ్జయిని, ఓంకారేశ్వర్, బాందకస్పూర్, మైహర్, సల్కాన్‌పూర్, లింగ, దితియా, మండలేశ్వర్, మహేశ్వర్, మాండసౌర్, అమర్‌కంటక్, మాండ్లా, ముల్తాయ్, కుండల్‌పూర్, చిత్రకూట్, బర్మన్, పన్నా ఉన్నాయి. జ్యోతిర్లింగమైన ఉజ్జయినిలో కూడా మద్య నిషేధం ఉంటుందా అన్నదే ఇప్పుడు ఇటు భక్తులను, అటు ఆధ్యాత్మిక వాదులను తొలిచి వేస్తున్న ప్రశ్న. ఎందుకుంటే దేశంలో ఎక్కడా లేని విధంగా ఉజ్జయినిలోని కాలభైరవ ఆలయంలో ఆ దేవ దేవునికి మద్యాన్ని ప్రసాదంగా సమర్పిస్తుంటారు భక్తులు. పంచమకర తాంత్రిక ఆచారాల్లో భాగంగా స్వామి వారికి మద్యాన్ని నైవేద్యంగా సమర్పస్తారు. ముఖ్యంగా మిగతా నాలుగు ఆచారాలైన మాంసం, మత్స్య, ముద్ర (గింజ), మైతున (శృంగారం) అనే వాటిని ప్రస్తుతం పాటించట్లేదు. కానీ మద్యం సమర్పణను మాత్రం కొనసాగిస్తున్నారు.

ఎక్కడైనా గుడి బయట పూలు, కొబ్బరికాయలు అమ్మే దుకాణాలు ఉండటం చూసే ఉంటారు. ఉజ్జయినిలో మద్యం అమ్మే దుకాణాలు ఉంటాయి. పూలు, కొబ్బరికాయలతో పాటు మద్యాన్ని కూడా బుట్టలో పెట్టి అమ్ముతుంటారు. ఎవరో ప్రైవేటు వ్యక్తులు ఇలా విక్రయిస్తుంటారని అనుకోవద్దు, ఏకంగా ప్రభుత్వమే కౌంటర్లు ఏర్పాటు చేసి కల్తీ లేని మద్యాన్ని విక్రయిస్తుంది ఇక్కడ. అయితే తాజాగా సర్కారు మద్యపాన నిషేధం విధిస్తూ చేసిన ప్రకటనల జాబితాలో ఉజ్జయిని కూడా ఉంది. మరి ఈ నిషేధం వల్ల ఆ దేవ దేవుడికి మద్యాన్ని సమర్పించే ఈ ఆచారం ఆగిపోతుందా అనేది ఇప్పుడు అందరిని తొలచివేస్తోంది. దీనిపై మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ స్పష్టతనిచ్చారు. ఎప్పటిలాగే కాలభైరవ స్వామికి మద్యం సమర్పించవచ్చని చెప్పారు సీఎం. ప్రసాదాన్ని ఆలయానికి తీసుకెళ్లవచ్చన్నవారు. ఉజ్జయినిలో మద్యం దుకాణాలను మూసివేస్తారు. కానీ ఆలయ పరిసరాల్లోని మద్యం కౌంటర్లు మాత్రం ఎప్పటిలాగే కొనసాగనున్నాయి. ఈ కౌంటర్లలోనే మద్యం కొనుగోలు చేసి కాలభైరవునికి సమర్పించవచ్చు.

# నలుగురు మహిళా సైనికులను విడుదల చేసిన హమాస్..



గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం .. హమాస్ తాజాగా నలుగురు మహిళా సైనికులను విడుదల చేసింది. ముఖ్యంగా వారి నలుగురినీ మిలిటరీ యూనిఫామ్‌లోనే తీసుకు వచ్చి రెడ్ క్రాస్‌కు అప్పగించింది. అయితే ఇందులో కరీనా అరీవ్, డానియెల్ గిల్‌బోవా, లిరి అల్బాజ్‌లతో పాటు నామా లెవి కూడా ఉంది. ఈమెను హమాస్ గతంలో తీవ్రంగా హింసించి తీసుకు వెళ్తున్న వీడియో వైరల్ కాగా.. ముఖమంతా రక్తంతో నిండిపోయి ఉంది. ప్రస్తుతం ఆమె సంతోషంగా నవ్వుతూ రాగా.. అంతా సంబుర పడిపోయారు. గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం.. హమాస్ శనివారం రోజు నలుగురు మహిళా సైనికులను విడుదల చేసింది. ముఖ్యంగా ఈ నలుగురిని మిలిటరీ యూనిఫామ్‌లోనే తీసుకు వచ్చి రెడ్ క్రాస్‌కు అప్పగించగా.. వారంతా తెగ సంబుర పడిపోతూ ఫొటోలకు ఫోజులు ఇచ్చారు. అలాగే వీరి వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇందులో ఓ మహిళా సైనికురాలిని చూసి అంతా తెగ సంబుర పడిపోతున్నారు. ఆమె కూడా ఇందులో ఉందా అంటూ కామెంట్లు చేస్తూనే హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి ఆ మహిళా అధికారి ఎవరు, ఆ కథేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. ప్రస్తుతం విడుదల అయిన నలుగురు మహిళా సైనికులను హమాస్.. 2023 అక్టోబర్ 7వ తేదీన గాజా సరిహద్దుకు సమీపంలోని వహల్ ఓజ్ మిలిటరీ బేస్ నుంచి బంధించి తీసుకెళ్లింది. అయితే అప్పుడు కేవలం 19 ఏళ్ల వయసు కల్గిన నామా లెవి కూడా అందులో ఉన్నారు. హమాస్ నామా లెవిని తీవ్రంగా కొట్టగా.. ముఖమంత్రి రక్తమయం అయింది. ఒళ్లంతా గాయాలు కాగా.. చేతులు కట్టిపడేసి జీపులో వేసుకుని వెళ్లిపోయారు. అప్పట్లో ఈ వీడియో నెట్టింట సంచలం రేపింది. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు హమాస్ వద్దే వీరంతా బందీలుగా ఉన్నారు. సరిగ్గా 477 రోజుల పాటు వీరికి హమాస్ నిత్యం నరకం చూపించింది. అయి తే తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రాగా.. మొదటి రోజే గాజా నుంచి ముగ్గురు ఇజ్రాయెల్ బందీలను హమాస్ విడుదల చేసింది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా 100 మంది పాలస్తీనా పౌరులకు విముక్తి కల్పించింది. ఈ నలుగురు అధికారుల కు మిలిటరీ యూని ఫామ్ వేసి మరీ తీసుకువచ్చి రెడ్ క్రాస్‌కు అప్పగించింది. అయితే వీరిలో కరీనా అరీవ్, డానియెల్ గిల్‌బోవా, లిరి అల్బాజ్‌లతో పాటు నామా లెవి కూడా ఉంది. అంతా సంబుర పడిపోతున్నారు. ముఖ్యంగా హమాస్ బంధీలుగా తీసుకు వెళున్న రోజు రక్తంతో తడిసిపోయిన నామా లెవి.. ఆమె.. ఈమెనే కదా అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇదంతా ఇలా ఉండగా.. 42 రోజుల తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందలో తమ చెరలో ఉన్న 94 మంది బందీల్లో 33 మందికి హమాస్ విముక్తి కల్పించబోతుంది. అలాగే అందుకు ప్రతిగా ఇజ్రాయెల్ 1700 మందికి పైగా పాలస్తీనియన్లను విడిచి పెట్టబోతుంది.

# స్విట్జర్లాండ్ నుంచి కాలినడకన మహాకుంభమేళాకు సాధువు..

ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13న ఆరంభమైన మహా కుంభమేళా అంగరంగ వైభవంగా సాగుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సంగమంగా గుర్తింపు పొందిన ఈ వేడుకలో భారతీయులతో పాటు విదేశీయులను కూడా పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతున్నారు. భక్తితో నిండిన ఈ క్రతువును చూసేందుకు దేశ విదేశాల నుంచి తరలివస్తున్నారు. పవిత్ర జలాల్లో స్నానం చేస్తూ పులకించిపోతున్నారు. అనేక మంది స్వామీజీలు, సాధువులు తమ ప్రవచనాలతో భక్తులు తరిస్తున్నారు. భారతీయులతో పాటు విదేశీయులను కూడా ఎంతగానో ఆకర్షిస్తోంది. అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభవం, ఉత్సాహభరితమైన ఊరేగింపులు, భక్తితో నిండిన ఈ క్రతువును చూసేందుకు ఆసక్తిగా తరలివస్తున్నారు. పవిత్ర జలాల్లో స్నానం చేయడం, ఆధ్యాత్మికవేత్తలు, రాజకీయ నాయకులు మొదలైన ప్రతి ఒక్కరికీ మరపురాని అనుభవం. ఇప్పటివరకు రికార్డుస్థాయిలో 10 కోట్లకు పైగా భక్తులు మహా కుంభమేళాలో పాల్గొన్నారు. విదేశాల నుంచి వేలాది మంది మహా కుంభమేళా 2025కి హాజరవుతున్నారు. ఐఐటీ బాబా, కాంటేవాలా బాబా, రుద్రాక్ష్ బాబా, ఇలా ఎందరో బాబాలను చూసి భక్తులు మురిసిపోతున్నారు. అయితే, ఈ క్రమంలో పలువురు నెటిజన్లు సోషల్ మీడియాలో పలు పాత వీడియోలు, తప్పుదారి పట్టించే వీడియోలు, ఫోటోలను షేర్ చేస్తున్నారు. మహా కుంభమేళాకు సంబంధించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అనేక తప్పుదారి పట్టించే వీడియోలు వైరల్ చేస్తున్నారు. తాజాగా, స్విట్జర్లాండ్ నుంచి కాలినడకన భారత్‌లో జరిగే కుంభమేళాకు విదేశీయుడు వచ్చాడని సోషల్ మీడియాలో వీడియోను తెగ షేర్ చేస్తున్నారు. అతడు ఐదేళ్ల కిందట స్విట్జర్లాండులో బయలుదేరాడని చెబుతోన్న ఈ వీడియో వైరల్ అవుతోంది. ఈ విదేశీయుడ్ని భారతీయ వ్యక్తి ఇంటర్వ్యూ చేయడం అందులో ఉంది. స్విట్జర్లాండ్ నుంచి భారత్‌కు చేరుకోడానికి ఐదేళ్ల నడిచానని, వివిధ దేశాల గుండా ప్రయాణించి, ఆయా దేశాల్లో వేర్వేరు వీసాలు తీసుకుంటూ వచ్చానని చెప్పడం కనిపిస్తోంది. ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల్లో వీడియోను పోస్ట్ చేస్తూ.. 'విదేశీ భక్తుడు సనాతన ధర్మం గొప్ప తనం తెలుసుకొని స్విట్జర్లాండ్ నుంచి పుణ్యభూమి అయిన మన భారత దేశ కుంభమేళాకి శివుడి కోసం కాలి నడకన వచ్చాడు.. ఇక్కడ ఉన్న మన లౌకిక వాదులకు ఇది ఎపుడు అర్థం అవతుందో' అనే క్యాప్షన్ జోడించారు. మరి కొంత మంది 'స్విట్జర్లాండ్ నుంచి' అనే శీర్షికతోనూ.. 'కుంభమేళాకి శివుడి కోసం కాలి నడకన వచ్చిన భక్తుడు' అంటూ షేర్ చేస్తునారు.

# తొమ్మిదేళ్ల బాలిక కడుపులో కిలో వెంట్రుకలు..

చిన్న పిల్లలు ఎప్పుడూ అన్నం తినడానికి తెగ మారాం చేస్తారు. ఆ బాలిక కూడా అలాగే చేసింది. 9 ఏళ్ల వయసు వచ్చినా సరిగ్గా ఆహారం తీసుకో లేదు. తల్లిదండ్రులు బలవంతంగా పెట్టిన ప్రతీసారి వాంతులు చేసుకునేది. దీంతో భయపడ్డ అమ్మా, నాన్నలు వైద్యుల వద్దకు వెళ్లగా.. పరీక్షించిన డాక్టర్లు ఆమె కడుపులో కిలో వెంట్రుకలు ఉన్నట్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు షాక్ అయ్యారు. వెంటనే సర్జరీ చేయించి జుట్టు మొత్తాన్ని బయటకు తీయించారు. అయితే ఈ వెంట్రుకలన్నీ కడుపులోకి ఎలా వెళ్లాయో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

దాదాపుగా చిన్న పిల్లలందరూ అన్నం తినడానికి తెగ మారాం చేస్తుంటారు. కానీ పిల్లల కడుపుమాడుతుంటే చూడలేక కొట్టో, బతిమాలో తల్లిదండ్రులు బలవంతంగా వారికి గోరుముద్దలు పెడుతుంటారు. ఇలా బలవంతంగా పెట్టినప్పుడు పలువురు పిల్లలు వాంతులు చేసుకుంటూ ఉండడం కూడా సహజమే. కానీ 9 ఏళ్ల బాలిక కూడా ఇలాగే చేసింది. కడుపు నొప్పంటూ ఏడ్చింది. తినకపోవడం వల్లే ఇలా జరుగుతుందనుకున్న అమ్మా నాన్నలు కొన్నాళ్లు అలాగే ఉన్నారు. కానీ బాలికకు నొప్పి ఎక్కువ కాగా ఆస్పత్రికి తీసుకెళ్తే ఆమె కడుపులో వెంట్రుకలు ఉన్నాయని తేల్చారు వైద్యులు. మరి ఆ తర్వాత ఏం జరిగిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

బిహార్‌లోని ముజఫర్‌పూర్‌కు చెందిన ఓ 9 ఏళ్ల బాలిక ఎప్పుడూ సరిగ్గా అన్నం తినేది కాదు. చిన్నప్పటి నుంచి అన్నం తినమనగానే మొహం చిరాగ్గా పెడతూ తల్లిదండ్రులకు చుక్కలు చూపించేంది. కానీ వారు మాత్రం బతిమాలో, బామాలో బుజ్జాయికి అన్నం పెట్టేవాళ్లు. అయితే వయసు పెరుగుతూ వస్తున్న కొద్దీ బాలిక అలాగే చేయడంతో బెదిరించి మరీ అన్నం పెట్టడం ప్రారంభించారు. అయితే ఇటీవలే ఆ చిన్నారికి కడుపు నొప్పి వచ్చింది. ఆహారం సరిగ్గా తినకపోవడం వల్లే అలా జరిగిందని భావించిన తల్లిదండ్రులు.. బలవంతంగా చిన్నారికి అన్నం తినిపించారు. దీంతో వెంటనే వాంతి చేసుకుంది. అప్పుడు ఆపేసిన తర్వాతి రోజు అలాగే చేశారా అమ్మా, నాన్నలు. కానీ చిన్నారి మాత్రం వాంతులు చేసుకుంటూనే ఉంది. అలాగే కడుపు నొప్పంటూ విపరీతంగా ఏడవడం ప్రారంభించింది. దీంతో జనవరి 19వ తేదీన వాళ్లు స్థానికంగా ఉండే ఓ ఆస్పత్రికి వెళ్లారు. అయితే బాలికను పరీక్షించిన వైద్యులు.. ఆమె కడుపులో ఏదో గట్టి పదార్థం ఉందని చెప్పారు. చిన్నారినని వెంటనే ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి స్కానింగ్ చేయించాలని వివరించారు. అది విన్న తల్లిదండ్రులు వెంటనే ముజఫర్‌పూర్‌లోని శ్రీకృష్ణ మెడికల్ ఆస్పత్రికి వెళ్లారు.

అక్కడే వైద్యులు బాలికను పరీక్షించి ఆమెకు రక్తహీనత ఉందని గుర్తించారు. అలాగే చిన్నారి కడుపులో వెంట్రుకలు ఉన్నట్లు స్కానింగ్ ద్వారా తెలుసుకున్నారు. ఎలాగైనా సరే ఆ జుట్టును కడుపులోంచి తీసేయాలని చెప్పారు. అయితే రక్తం ఎక్కువగా లేదు కాబట్టి ముందు రక్తం ఎక్కించి ఆపై సర్జరీ చేశారు. ఇలా బాలిక కడుపులోంచి మొత్తంగా కిలో వెంట్రుకలను బయటకు తీశారు. ఆ తర్వాతే చిన్నారి తల్లిదండ్రులు వైద్యులతో మాట్లాడుతూ.. అసలు బాలిక కడుపులోకి ఇంత జుట్టు ఎలా వచ్చిందని అడిగారు.

ఈక్రమంలోనే వైద్యులు స్పందించి.. మీ అమ్మాయి ఎప్పుడైనా జుట్టు నమలడం వంటివి మీరు చూశారా అని అడిగారు. దీనికి వెంటనే తల్లిదండ్రులు అవునని.. కానీ చిన్నారి నమిలి ఉమ్మేస్తుందనుకున్నామని చెప్పారు. అలా చేయొద్దని చాలా సార్లు హెచ్చరించినా పాప వినలేదని తెలిపారు. కానీ ఇంత మొత్తంలో జుట్టు తినేసిందని మేము ఊహించలేదంటూ స్పష్టం చేశారు. అంతేకాకుండా చిన్నారి ఎప్పుడూ జుట్టు నములుతుందనే కోపంతోనే బాలికకు ఇటీవలే గుండు కూడా కొట్టించినట్లు వివరించారు. ఆ తర్వాతే కడుపు నొప్పి ఎక్కువైందని చెప్పగా.. పాపే జుట్టు తిందని వైద్యులు వెల్లడించారు. ముఖ్యంగా బాలికకు ట్రికోటిలోమేని యా అనే మానసిక జబ్బు ఉందని.. దీని వల్లే ఆమెకు ట్రికోబీజర్ అనే వ్యాధి సోకిందని చెప్పారు. ఈ జబ్బు బారిన పడ్డ వారంతా జుట్టు తింటారని దీన్ని శస్త్ర చికిత్స ద్వారా మాత్రమే తొలగించగలమని వివరించారు.

ఉదయం న్యూస్

# ముగిసిన అసెంబ్లీ సమావేశాలు...కూటమిలో అలజడి

**ప్రతిపక్షాలను మించి నిలదీసిన స్వంత సభ్యులు**

**ముందు దూళ్ళిపాళ్ల నరేంద్ర, కూన రవికుమార్‌లు**

**తరువాత బోండా ఉమామహేశ్వరరావు, సుధీర్‌రెడ్డిలు..!**

**బాలకృష్ణ రంగప్రవేశంలో కూటమిలో అలజడి**

**మండలిలో రెచ్చిపోయిన వైకాపా...!**

**ధీటుగా సమాధానం ఇచ్చిన లోకేష్...!**




తొమ్మిదిరోజుల పాటు జరిగిన రాష్ట్ర అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ఈరోజు ముగిసాయి. అయితే..ఈ సమావేశాల్లో ప్రత్యర్ధి పార్టీ అయిన వైకాపా సభ్యులు ఎప్పటిలానే పాల్గొనలేదు. అయితే వారు లేని లోటును అధికార కూటమి సభ్యులే తీర్చారు. ప్రతిపక్ష సభ్యుల కన్నా..అధికార పక్ష సభ్యులే ప్రభుత్వాన్ని తీవ్ర ఇరకాటంలోకి నెట్టారు. ఒకరిని మించి ఒకరు పదే పదే ప్రశ్నలడుగుతూ, ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వాళ్లు చేసిన ప్రసంగాలు, నిలదీతలు..అధికార కూటమి పెద్దలను ఇరకాటంలో పడేశాయి. ముందుగా పొన్నూరు శాసనసభ్యుడు ధూళ్లిపాళ్ల నరేంద్ర డిజిటల్ కార్పొరేషన్‌లో జరిగిన అవినీతిపై చర్యలు ఏవి అంటూ రాష్ట్ర సమాచారశాఖ మంత్రి కొలుసుపార్థసారధిని నిలదీశారు. వైకాపా హయంలో జరిగిన అవినీతిపై ఇంకా ఎన్నాళ్లు మీనమీషాలు లెక్కిస్తారంటూ..ఆయన ప్రభుత్వాన్ని పదే పదే ప్రశ్నించారు. దీనిపై మంత్రి దాటు వేటు సమాధానం ఇచ్చారు. తరువాత ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ టిడిఆర్ బాండ్ల వ్యవహారంలో మున్సిపల్ మంత్రి నారాయణను నిలదీశారు. టిడిఆర్ బాండ్ల వ్యవహారంలో జరిగిన అవినీతిని తేల్చాలంటూ, అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి అవినీతిపై విచారణ జరిపించాలని ఆయన మంత్రిని ప్రశ్నించి ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ప్రభుత్వ పెద్దలను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నాన..స్థానికి సిఐని బదిలీ చేయలేకపోయామని, ఇది ప్రభుత్వ తీరు..అంటూ ఆయన ప్రభుత్వాన్ని అసెంబ్లీ సాక్షిగా ఎండగట్టారు. దీంతో..ప్రభుత్వ పెద్దలు నివ్వెరపోయారు. వీళ్లు అధికార పార్టీ ఎమ్మెల్యేలా లేక ప్రతిపక్ష పార్టీకి చెందిన వారా..? అంటూ వారు ఆశ్చర్యపోయి..తరువాత వారిని పిలిపించుకుని వారిని మందలించినట్లు వార్తలు వచ్చాయి.

**డిప్యూటీ సిఎం %శ% బోండా ఉమా...!**

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాఖకు సంబంధించి చేసిన వ్యాఖ్యలు కూటమిలో కలకలం సృష్టించాయి. పవన్ కళ్యాణ్ శాఖలో పని జరగాలంటే సొమ్ములు ముట్టచెప్పాలని, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఛైర్మన్ అవినీతికి కొమ్ముకాస్తున్నారని, పవన్ సరిగా శాఖను పట్టించుకోవడం లేదంటూ..ఆయనచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఆయన వ్యాఖ్యలకు పవన్ కళ్యాణ్ కౌంటర్ ఇవ్వడం..బ్లాక్‌మెయిల్ చేస్తే..ఊరుకోనని హెచ్చరించడం..సంచలనమయ్యాయి. బోండా వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారని తెలుస్తోంది.

**బాలకృష్ణ బాంబు...!**

ఆ అసెంబ్లీ సమావేశాల్లో అన్నిటికంటే..హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా కూటమిని తీవ్ర ఇబ్బందులు పాలుచేసింది. కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చిరంజీవిని జగన్ అవమానించారని, ఆయన ఇంటికి వస్తే..జగన్ కలవలేదని, చిరంజీవి గట్టిగా మాట్లాడితే..అప్పుడు జగన్ వచ్చి కలిశారని జగన్ మనస్తత్వానికి ఇది నిదర్శనమని చెబుతుండగా..బాలకృష్ణ లేచి..ఎవరూ జగన్‌ను గట్టిగా ప్రశ్నించలేదని, అదంతా అబద్ధమని ఘాటుగా వ్యాఖ్యానించారు. దీంతో..సభలో ఉన్నవాళ్లు సభను చూస్తోన్నవాళ్లందరూ నిర్ఘాంతపోయారు. అసలు చిరంజీవి గురించి ఆయన వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం ఏముందో ఎవరికీ అర్థం కాలేదు. అంతే కాదు..జగన్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలూ వివాదాస్పదం అయ్యాయి. జగన్ వ్యాఖ్యల గురించి పెద్దగా పట్టించుకోకపోయినా..చిరంజీవి గురించి చేసిన వ్యాఖ్యలు కూటమిలో అలజడిని రేపాయి. బాలకృష్ణ వ్యాఖ్యలపై చిరంజీవి అభిమానులు, మెగా అభిమానులు సోషల్ మీడియా వేదికగా..మండిపడుతున్నారు. కూటమి విజయానికి కారణమైన పవన్ కళ్యాణ్ సోదరుడి గురించి కూటమిలోని కీలకమైన నేత అయిన బాలకృష్ణ ఆరకంగా మాట్లాడవచ్చునా..అంటూ..వారు ప్రశ్నిస్తున్నారు. అంతేనా..గతంలో బాలకృష్ణ వ్యవహరించిన తీరుపై కూడా వారు విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇది ఒకరకంగా..కూటమిలో ఇబ్బందులకు కారణమైంది. సంబంధం లేని విషయాలపై అనవసరంగా అసెంబ్లీ వేదికగా రచ్చ రచ్చ చేసుకున్నారనే భావన వ్యక్తం అవుతోంది. సున్నితమైన విషయాలను కెలికి వాసన చూశారా..? అంటూ టిడిపి అభిమానులు వాపోతున్నారు. ఎప్పుడు ఛాన్స్ దొరుకుతుందా..? అన్న చందాన ఉన్న వైకాపాకు లడ్డూలాంటి ఛాన్స్ బాలకృష్ణ ఇచ్చారని టిడిపి అభిమానులు వాపోతున్నారు. దొరికిన ఛాన్స్‌తో వైకాపా రాష్ట్ర వ్యాప్తంగా రెచ్చిపోతోంది. తమ నేతను బాలకృష్ణ సైకో అన్నారని, చిరంజీవిని అవమానించారని వారు ప్రచారం చేస్తున్నారు. అయితే..వాళ్లెంత ప్రచారం చేసినా..బాలకృష్ణకు ఉన్న ఇమేజ్, ఆయన చేసిన సేవలను చూసిన వారు..వాటి గురించి పట్టించుకోరు. అయితే..చిరంజీవి పట్ల అలా వ్యవహరించడం మాత్రం నిజంగా టిడిపికి మైనస్సే.

**మండలిలో రెచ్చిపోయిన వైకాపా...!**

శాసనమండలిలో వైకాపా రెచ్చిపోయింది. మండలిలో వైకాపాకు మెజార్టీ ఉండడంతో..వాళ్లు ఇష్టారాజ్య రీతిన సభలో వ్యవహరించారు. ప్రతిదానికి రచ్చ రచ్చ చేశారు. చివరకు మళ్లీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి పేరును పరోక్షంగా తెస్తూ..టిడిపిని ఇబ్బందులు పాలు చేయడానికి యత్నించారు. అయితే..మానవవనరులశాఖ మంత్రి నారా లోకేష్ వాళ్లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తన తల్లిని అవమానించారని, అప్పుడు వాళ్లు చేసిన దానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైకాపా సభ్యులు చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబును కూడా అవమానించారు. గౌరవనీయ ముఖ్యమంత్రిని కుప్పం ఎమ్మెల్యే అంటూ..వైకాపా ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. అదేమంటే..తమ నేతను పులివెందుల ఎమ్మెల్యే అంటున్నారని, అందుకే తాము కూడా ముఖ్యమంత్రిని కుప్పం ఎమ్మెల్యే అంటున్నామని వాళ్లు వారి వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. అయితే..ఈ సమావేశాల్లోనే వాళ్లు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు బిల్లులను అడ్డుకున్నారు. చివరకు వైకాపా వారి చేతిలో చనిపోయిన చంద్రయ్య కుటుంబ సభ్యుడికి ఇచ్చే ఉద్యోగాన్ని కూడా రాకుండా అడ్డుకున్నారు. మరోవైపు తమకు నాణ్యమైన కాఫీ ఇవ్వలేదని మండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ శనివారం సభలో తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా..ఇదే సమావేశాల్లో మరో సంచలనమైన విషయం కూడా జరిగింది. మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు అక్కడ ఉన్న సిఐ శంకరయ్య గురించి అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తావించారని, ఆయన తనపేరును ఎలా ప్రస్తావిస్తారంటూ..సిఐ శంకరయ్య ముఖ్యమంత్రికి పరువునష్టం నోటీసులు పంపించారు. ఒక సిఐ స్థాయి వ్యక్తి..ముఖ్యమంత్రికే పరువు నష్టం నోటీసులు ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సభలో ప్రస్తావించడం విశేషం. మొత్తం మీద..రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు వైకాపా రాకపోయినా..అధికారసభ్యులు ప్రతిపక్షకంటే..మిన్నగా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించింది. ఉమ్మడి రాష్ట్రంలోనూ, విభజిత రాష్ట్రంలోనూ..ఎప్పుడూ ఇటువంటి సంఘటనలు జరిగిన దాఖలాలు లేవు.

## అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు

**నీట మునిగిన పంట పొలాలు. ఆందోళనలో సజ్జ,ఉల్లి,వేరుశనగ రైతులు.**

**తుగ్గలి/మద్దికేర:ఉదయం న్యూస్**



: ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో పత్తికొండ డివిజన్ పరిధిలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.శుక్రవారం ఉదయం నుండి శనివారం ఉదయం వరకు ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది.దీంతో పంట పొలాలు అన్నీ నీట మునిగాయి.పత్తి,వేరుశనగ,ఆముదం,సజ్జ, టమాటో,ఉల్లి తదితర పంటలన్నీ నీటిలో మునిగాయి.అధిక వర్షాల వల్ల పంటలన్నీ నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.సజ్జ కంకులు కోసిన వర్షానికి నూర్పిడి చేయలేక పోతున్నారు.వేరుశనగ కట్టె పీకినా నూర్పిడి చేయలేకపోతున్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న అధిక వర్షాల వల్ల పీకిన వేరుశనగ కట్టె పొలాల్లోనే నీటిలో తేలాడుతుంది వేరుశనగ బుడ్డలు మొలకలు వచ్చి,కట్టె కుళ్ళిపోతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.మద్దికేర మండలం లో 31.6 మిమి,తుగ్గలి మండలంలో 29.2 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని రెవిన్యూ అధికారులు వెల్లడించారు.అధిక వర్షాల వలన దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు తెలియజేస్తున్నారు.

## మరణించిన వ్యక్తుల బ్యాంకు ఖాతాల సత్వర సెటిల్మెంట్

**బ్యాంకులకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన ఆర్బీఐ**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మరణించిన ఖాతాదారుల బ్యాంక్ ఖాతాలు, లాకర్లు, వాటిలోని వస్తువులను వారి నామినీలకు అప్పగించే సెటిల్మెంట్ ప్రక్రియను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) సులభతరం చేసింది. దీనికి సంబంధించి కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31లోగా వీలైనంత త్వరగా ఈ మార్గదర్శకాలు అమలు చేయాలని కోరింది.చనిపోయిన వ్యక్తి బ్యాంక్ ఖాతాలోని మొత్తాన్ని నామినీకి, జాయింట్ ఖాతా అయితే సర్వైవర్కు చెల్లించాలి.

ఒకవేళ ఖాతాదారు ఎవరినీ నామినీగా పేర్కొనక పోయినా, డిపాజిట్ మొత్తం నిర్ణీత మొత్తానికి లోబడి ఉంటే, బ్యాంకులు ఆ మొత్తాన్ని సులభతర పద్ధతిలో సెటిల్ చేయాలి.సహకార బ్యాంకులైతే రూ.5 లక్షల లోపు, ఇతర బ్యాంకులైతే రూ.15 లక్షలను గరిష్ఠ పరి మితిగా పెట్టుకోవాలి.బ్యాంకుల బోర్డులు అనుమతిస్తే ఇంతకు మించిన మొత్తాన్ని కూడా అనుమతించవచ్చు.అయితే ఇందుకు వారసత్వం సర్టిఫికెట్లు లేదా చట్టబద్ధ వారసుడనే సర్టిఫికెట్లు తీసుకోవాలి.చనిపోయిన ఖాతాదారుల నామినీలు, వారసుల నుంచి క్లెయిమ్ అందిన 15 రోజుల్లోగా సెటిల్మెంట్ పూర్తి చేయాలి.15 రోజుల్లోగా క్లెయిమ్ సెటిల్ చేయలేకపోతే అందుకు కారణాలు ఏమిటో నామినీ, చట్ట బద్ధ వారసులకు తెలియజేయాలి.సహేతుక కారణం లేకుండా ఆలస్యం చేస్తే, ఖాతాలోని మిగులుపై బ్యాంక్ అమలు చేస్తున్న వడ్డీకి తోడు 4% వార్షిక వడ్డీ చెల్లించాలి.లాకర్లోని వస్తువుల అప్పగింతలో ఆలస్యమైతే రోజుకు రూ.500 చొప్పున జరిమానా చెల్లించాలి.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో శక్తి యాప్ అవగాహన

**బాపట్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 27 :**



బాపట్ల పట్టణంలోని సూర్యలంక బీచ్ అగ్రికల్చరల్ కాలేజ్ ప్రాంతంలో మహిళలకు భద్రతా పరిరక్షణ చర్యలపై అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు శక్తి హెడ్‌క్వార్టర్ టీమ్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్ఐ అనిత ఆధ్వర్యంలో సిబ్బంది మహిళలకు ,శక్తి యాప్, డౌన్లోడ్ విధానం, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, వెంటనే పోలీసుల సహాయం పొందే విధానంపై పూర్తి వివరాలు తెలియజేశారు. మహిళల రక్షణకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అవగాహన కల్పించారు. జనసంచారం ఎక్కువగా ఉండే బీచ్ ప్రాంతాల్లో మహిళలు ధైర్యంగా, భద్రతతో విహరించేందుకు ఈ యాప్ దోహదపడుతుందని అధికారులు తెలిపారు. అంతేకాకుండా ప్రతి మహిళ కూడా తప్పనిసరిగా శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి బృందంముని బాబు, జానకి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్థిక శాఖ మంత్రి పుట్టినరోజు వేడుకలు



**బేతంచర్ల, ఉదయం న్యూస్:**

బేతంచర్ల పట్టణంలోని వైఎస్ఆర్సీపి కార్యాలయంలో మాజీ ఆర్థిక శాఖ మంత్రి అయినా బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, ఆయన తనయుని పుట్టినరోజు వేడుకలను ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపి నాయకులు, బుగ్గన అభిమానుల మధ్య కేకు కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ స్థాయి నుండి ఆర్థిక శాఖ మంత్రి వరకు చిన్న స్థాయి నుండి స్వయంకృషితో ఎదిగిన మహా నేత అని ప్రజల కోసం అహర్నిశలు పనిచేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూర్తి జావలి, జాకీర్ పిట్టల జాకీర్ పాల్గొన్నారు.

## గిరిజన భూములకు ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాల్సిందే

### భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు, సెప్టెంబర్ 27:**



పోల వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు, గిరిజనులకు ప్రత్యామ్నాయ భూములివ్వాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. శనివారం కలెక్టరేట్ నుండి రంపచోడవరం, చింతూరు డివిజన్ అధికారులు, తాహశీల్దారులు, పోలవరం పరిపాలనాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిరు. రైతులకు ప్రత్యామ్నాయ భూములు సేకరణ, పునరావాసం, పునరేర్పాట్లుపై సమీక్షించారు. నేటికీ చేపట్టిన పనులపై ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉత్పన్నం అయితే పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పునరావాస కాలనీలకు ప్రజలను తరలించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయం చేయడానికి అనువుగా ఉన్న భూములను సమీకరించాలని చెప్పారు. పునరావాస కాలనీలకు దూరంగా రైతులకు భూములు కేటాయిస్తే ప్రయోజనం ఉండదని, గ్రామాలకు రెండు మూడు కిలోమీటర్ల దూరం వ్యవసాయానికి భూములను కేటాయించాలని సూచించారు. ప్రతీ వారానికి పనిలో పురోగతి కావాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు అనువుగా ఉన్న భూములు మాత్రమే గుర్తించాలన్నారు.ఈ సమావేశంలో పోలవరం పరిపాలనాధికారి వి. అభిషేక్, రంపచోడవరం ఐటిడిఎ పిఓ బచ్చు స్మరణ్ రాజ్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు పి ఓ అపూర్వ భరత్, ప్రత్యేక ఉప కలెక్టర్ అంబేద్కర్, చింతూరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలో పలువురు తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు

## మూసీ విశ్వరూపం!

ఈ నగరానికి ఏమయ్యింది...ఎందుకిలా వణుకుతోంది. హైదరాబాద్ పరిస్థితి ఇంత దారుణంగా తయారు కావడానికి కారణం ఎవరు. మూసీ ఉప్పొంగడంతో కాలనీలు అన్నీ నీట మునిగాయి. మూసీ పరివాహకం ఉప్పొంగి ప్రవహిస్తోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ వద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. మూసీలో నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి భారీగా వరద చేరింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. శుక్రవారం కురిసిన వర్షానికి ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై నుంచి మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇకపోతే నిరంతరాయంగా మూసీ ప్రవహిస్తే హైదరాబాద్‌కు కళ వస్తుంది. నగరం మధ్యలో నది ప్రవహిస్తే ఎంత సుందరంగా ఉంటుందో ఇప్పుడు కళ్లకు కనిపిస్తోంది. వరుసగా కొన్నిరోజుల నుంచి కురుస్తున్న వానల కారణంగా మూసీ ఉప్పొంగుతోంది. ఇప్పుడే హైడ్రా ఎందుకన్న చర్చ జరగాలి. మూసీ ప్రక్షాళన ఎందుకన్న చర్చ జరగాలి.ఎక్కడిక్కడ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో నాలాలు ఉప్పొంగు తున్నాయి. హైదరాబాద్ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. ఇప్పుడు మూసీ ఉధృతితో చుట్టుపక్కల ఆక్రమణలు కొట్టుకు పోయాయి. హైడ్రా దాడులతో అనేక మంచి పనులు జరిగాయి. ఆక్రమణల చెరవీడుతోంది. బతుకమ్మకుంట కొంతయినా కళ సంతరించుకుంది. నాలాలపై ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాల్సి ఉంది. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది ఎలా ఉండేదో తాజా వరదలతో స్పష్టంగా తెలుస్తోంది. మూసీ ప్రవాహంతో అందులో ఉన్న వారు బయటకు రాక తప్పలేదు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస్ రాజకీయ లబ్ధి పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలిసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి వరదలు వస్తే ఏమిటో ఇప్పుడు తెలిసి వస్తోంది. విపక్షాలు రాజకీయం చేయకుండా మూసీ ప్రవాహాలను చూడాలి. మూసారాం బాగ్ బ్రిడ్జి మూసేసారు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి మూసేసారు. మూసీ ఉప్పొంగడంతో పలుచోట్ల రాకపోకలునిలిచి పోయాయి. అందుకే హైడ్రా

తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం

**హోమాలను నిర్వహించి మొక్కలను తీర్చుకున్న భక్తులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్: తుగ్గలి**



మండల పరిధిలోని గల గిరిగెట్ల గ్రామం నందు దేవి శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా 6వ రోజున శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.శనివారం రోజున గిరిగెట్ల గ్రామంలోని బసవేశ్వర దేవాలయం నందు దేవీ నవరాత్రుల ఉత్సవాలను మఠం గిరిబసవరాజు స్వామి ఆధ్వర్యంలో మఠం శంకర స్వామి,మఠం సతీష్ శర్మ లు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవికు నూతన వస్త్రాలను ధరింపజేసి,ప్రత్యేక పూలతో అలంకరించి అమ్మవారుకు కుంకుమార్చనలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి ప్రసాదాన్ని వితరణ చేశారు.అనంతరం పంచభూతాల సాక్షిగా శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి మంత్రోచ్ఛారణతో భక్తులకు ప్రత్యేక హోమాలను నిర్వహించారు. అనంతరం వేద పండితులు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని,ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారని వారు తెలియజేశారు.ఆసక్తిగల భక్తులు దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాలుపంచుకోవచ్చని వారు తెలియజేశారు.అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,మంచి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని హోమాలను నిర్వహిస్తున్నట్లు అర్చకులు మఠం శంకర స్వామి,సతీష్ శర్మ లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పనిని వాయిదా వేయరాదు !

తిరుమల: పనిని వాయిదా వేయడం సరికాదు. ఆజ్ కా కామ్ ఆజ్ కరో..కల్ కాక కామ్ ఆజ్ కరో అని పెద్దలు చెప్పారు. ఎప్పటి పని అప్పుడే చేయాలి. పని చేయడానికి కార్యాచరణ కూడ ఆముఖ్యమే. రేపటి పనిని నేడు, నేటి పనిని ఇప్పుడే చేయాలని కార్యదీక్ష కలవాళ్లు అనుకుంటారు. అలా చెయ్యడానికి పూనుకొంటారు. అప్పుడే పనులవేగం పెరుగుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేయడానికి వీలవుతుంది. మన జీవితకాలంలో ఏమి సాధించామన్నదే జీవన సాఫల్య గణనలోకి వస్తుంది. అంతేతప్ప, ఎన్నాళ్లు జీవించామనేది లెక్కలోకి రాదు.సమయం విలువ తెలిసినవారు క్షణమైనా వ్యర్థం చెయ్యరు. ప్రతి క్షణాన్నీ ఎలా సద్వినియోగం చెయ్యాలో ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. తాము ఎంచుకున్న రంగంలో మానసికంగా, భౌతికంగా నిమగ్నులై ఉంటారు. ఒక రచయిత, కవి, చిత్రకారుడు భౌతికంగా చేసే కృషి కన్నా ఎన్నో రెట్లు మానసికంగా చేసే భావనాత్మక కృషి ఉంటుంది. నిద్రలో మనసులో మథనం జరుగుతూనే ఉంటుంది. వాటిని చెదిరిపోకుండా పదిలపరచు కోగలిగితే అద్భుత సృజనలుగా ఆవిష్కృతమవుతాయి. బ్రహ్మ సృష్టికర్త అయితే కళాకారుడు, కవి సృజనకారులు. అయితే, దేనికైనా ప్రాతిపదిక పవిత్రంగా ఉండాలి. భావ ప్రసారంలో స్పష్టత ఉండాలి. అప్పుడే అది ఆశించిన ప్రయోజనాన్ని పొందుతుంది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కన్యకా పరమేశ్వరుని దర్శించుకున్న పీఠాధిపతులు...

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



శరన్నవరాత్రి దసరా మహోత్సవంలో భాగంగా మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని అమ్మవారి శాలలో ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విరాజానంద స్వామి... అలాగే జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారి దేవస్థానం పీఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వామి దంపతులు... అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు తీర్థప్రసాదాలు అందుకున్నారు . పీఠాధిపతులు రాక సందర్భంగా అమ్మవారి శాల నిర్వాహకులు, అధ్యక్షులు అయ్యప్ప వెంకట సురేష్ దంపతులు ప్రధాన కార్యదర్శి సుంకు సురేష్ దంపతులు అలాగే ట్రెజరర్ దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు తోపాటు ఇతర ఆర్యవైశ్య పెద్దలందరూ పెద్ద ఎత్తున వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి శాల లోనికి ఆహ్వానించారు . అమ్మవారి శాల ప్రధాన అర్చకులు పీఠాధిపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానంద స్వామి తోపాటు, ఈశ్వరి దేవి మట్టమఠాధిపతులు శ్రీ శ్రీ శివకుమార్ స్వాముల వారి దంపతులను పూలమాలలు వేసి దృశ్యాలవులతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు పీఠాధిపతులు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ శరన్నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులపాటు భారతదేశ వ్యాప్తంగా హిందువులందరూ కలసివెలసి ఈ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఎంతో ఆనందించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు అమ్మలు గన్న అమ్మ మూలపుటమ్మ పెద్దమ్మ తల్లి అని ఇలా అమ్మవారిని అనేక నామాలతో మనం పిలుస్తూ ఉంటామని ఏ పేరుతో పిలిచినా కొంగుబంగారమై అందరికీ ఆదరించే దైవమే ఆదిపరాశక్తి అమ్మవారు అని వారు పేర్కొన్నారు ఈ నవరాత్రులు జరిగే ఈ దసరా వేడుకలలో రోజుకొక రూపంలో అమ్మవారు దర్శనమిస్తుంటారని వారు తెలిపారు ఈ దసరా వేడుకలను ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానమైన కలియుగ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో తో పాటు విజయవాడ కనకదుర్గమ్మ సింహాచలం బ్రహ్మంగారిమఠం ఇలా అన్ని పవిత్ర పుణ్యక్షేత్రాలలో ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని వారు కితాభించారు. ఈ వేడుకలలో ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటూ భక్తి భావాలను పెంపొందించుకోవాలని వారు భక్తులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ప్రతి ఒక్కరిలో భక్తి భావంతో పాటు ఆధ్యాత్మిక చింతన పెరగాలని అలా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఆయా ప్రాంతాలలో ఉండే దేవాలయాలకు వెళ్లి ఆ ప్రాంతాలను పరిశీలించడంతోపాటు భగవద్గీత రామాయణం భారతం వేదాలు మొదలైన గ్రంథాలను వీలైనంతవరకు చదవాలని లేని పక్షంలో ఎవరైనా చదువుతున్న లేదా చెబుతున్న సమయంలో విన్నా కూడా ఎంతో ఉన్నత స్థితికి చేరుకునే అవకాశం ఉందని వారి సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అమ్మవారి శాల ఆర్యవైశ్య కమిటీ సభ్యులు ముచ్చర్ల శేషయ్య నాగేశ్వరరావు పత్తి సురేష్ బాబు యువజన విభాగం అధ్యక్షులు వెంకటసుబ్బయ్య అమరావతి బ్రహ్మం ఇతర పెద్దలు భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను అందుకున్నారు.

# అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి... బి. గిడ్డయ్య

**పత్తికొండ:నూర్ (ఉదయంన్యూస్)**



అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో అరకొర కురిసిన వర్షాలకు రైతులు పత్తి, ఉల్లి, టమోటా, వేరుశనగ, సజ్జ, కంది పంటలతో పాటు వివిధ రకాల పంటలను విస్తారంగా సాగు చేశారన్నారు. గత రెండు నెలలుగా కురుస్తున్న అకాల అధిక వర్షాలకు రైతులు పండించిన పంటలన్నీ తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు అధిక వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వివిధ రకాల పంటలపై రైతులు పెట్టిన పెట్టుబడులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా, పంట నష్టాన్ని అంచనా వేసి ఉల్లి, టమోటా, పత్తి పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు,ఇతర పంటల కు ఎకరాకు 30 వేల రూపాయల ప్రకారం పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రాజా సాహెబ్, మండల కార్యదర్శి యు. కారుమంచి, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, పెద్ద ఈరన్న, మండల సహాయ కార్యదర్శి జోహారాపురం కాశీ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరణ.



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు...

**కడప (బ్రహ్మంగారిమఠం)బీ ఉదయం ప్రతినిధి**

కడప నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు అన్యాయానికి గురవుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను శనివారం జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి గారు, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా గారు, మాజీ మేయర్ కే.సురేష్ బాబు గారు, ఎమ్మెల్యే బద్వేల్ దాసరి సుధా గారు,ఇంచార్జ్ మేయర్ ముంతాజ్ బేగం గారు, వైయస్సార్ జిల్లా పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి గారు.... ఆవిష్కరించారు.అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించిన నాయకులు.... మాట్లాడుతూ ఎక్కడైనా ఎప్పుడైనా నా నాయకులు కార్యకర్తలపై అన్యాయంగా అక్రమంగా కేసులు పెట్టిన దౌర్జన్యాలు చేసిన వాటికి సంబంధించిన ఆధారాలతో పాటు ఆ విషయం లను అందులో క్యూఆర్ కోడ్లో పొందుపరచాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోలీస్ సునీల్ కుమార్, మాజీ టిటిడి బోర్డు మెంబర్ యానాదయ్య, కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, బసవరాజు, షంషేర్, కడప ఈస్ట్ జోన్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు షఫీ, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి షిండే రవి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు ఈరోజు అసెంబ్లీలో నంద్యాల విజయ డైరీలో జరుగుతున్న అవినీతిపై చర్చించడం జరిగింది...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విజయ డైరీ అంటే తెలియని వారు ఎవరూ లేరని స్వచ్ఛమైన పాలు నెయ్యి అందించడంలో విజయ డైరీ కి మంచి గుడ్ విల్ ఉందని గతంలో భూమా నారాయణరెడ్డి గారు చైర్మన్ గా ఉన్నప్పుడు చాలా వైసిపి ప్రభుత్వం వచ్చాక, విజయ డైరీలో చాలా కల్తీ జరుగుతుంది అని, హైదరాబాద్ వివిఎస్ఆర్ డైరీ నుంచి బాదం పాలు కొని విజయ డైరీ స్టిక్కర్స్ కరిపించి నాసిరకం బాదంపాలు అమ్ముతున్నారని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..పాలపొడి మిషన్ ఉన్నా కూడా బయట నుంచి కావాలని తెప్పిస్తున్నారని సంవత్సరానికి ?4,000 వేల టన్నులు అవసరం ఉంది,10 %ఎస్త్ర% లు 200 అయితే బయట నుండి 400 వందలతో కొంటున్నారు దీని వలన సంవత్సరానికి 20 కోట్లు అదనంగా ఖర్చు అవుతుంది అని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..కర్ణాటక నుంచి డీజిల్ తెప్పించి ఆంధ్ర బిల్లులు పెట్టుకొని 5 నుండి 6 కోట్ల వైసీపీ చైర్మన్ జోబులో వేసుకుంటున్నడు అని, అతని మాట వినకుంటే బోర్డు మెంబర్స్ ను ప్రశ్నించిన ఉద్యోగులను ట్రాన్సఫర్లు చేయడం ఇలా బెదిరించుకొని విజయ డైరీ ని గుప్పెట్లో పెట్టుకున్నాడని దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేసారు...మిల్క్ పాల ప్యాకెట్ పై ప్రజలపై భారం మోపి సంవత్సరానికి 7 కోట్లు పాల ప్యాకెట్లపై సంపాదిస్తున్నారని, గత కొద్దిరోజుల కిందట విజయ డైరీ ని స్థాపించిన ఎన్టీ రామారావు గారి శిలాఫలకాన్ని కాల్వలో పడేయడంతో మేము అక్కడికి వెళ్లి అధికారులతో కొట్లాడి మళ్లీ శిలాఫలకాన్ని అక్కడ పెట్టించడం జరిగిందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు.. విజయ డైరీ కి సంబంధించి 35 ఎకరాల భూమి ఉందని ఆ భూమిని వైసిపి చైర్మన్ గత వైసిపి హయాంలో వారిపై ఆన్లైన్ చేపించుకోవడం జరిగిందని దాదాపు 350 కోట్ల రూపాయలు విలువచేసే ఇప్పుడు ఈ భూమిని ప్రభుత్వానికి చేరేలాగా చర్యలు తీసుకోవాలని, గతంలో ఈ విషయంపై సీఎం గారి దృష్టికి కూడా తీసుకొని వెళ్లడం జరిగిందని ఇద్దరు ఆఫీసులను అపాయింట్ చేయడం జరిగిందని వారు కూడా సరిగా పనిచేయడం లేదని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...విజయ డైరీ ఎండి, చైర్మన్ చైర్మన్, ఆడిటర్ పై క్రిమినల్ కేసులు పెట్టాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు అసెంబ్లీలో తెలియజేశారు....

# అపార్ ఐడి ప్రక్రియను వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**



జిల్లాలో పెండింగ్లో ఉన్న విద్యార్థుల అపార్ ఐడి (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత విద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్లో అపార్ ఐడి ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.లిజిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంలో భాగంగా విద్యార్థుల విద్యా పురోగతిని ట్రాక్ చేయడానికి అపార్ ఐడి కీలక సాధనమని, దీనివల్ల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చని తెలిపారు. 138 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న16,102 మంది విద్యార్థులలో 11,301 మందికి అపార్ ఐడి పూర్తయిందని ఇంకా 4,801 మంది విద్యార్థుల ఐడీలు పెండింగ్లో ఉన్నాయని చెప్పారు. పదవ తరగతి సర్టిఫికెట్ లోని పేరు, డేట్ అఫ్ బర్త్ మరియు ఆధార్ లోని పేరు, డేటాఫ్ బర్త్, తల్లి తండ్రి పేర్లు సమానంగా ఉంటేనే అపార్ ఐడి జనరేట్ అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం సమీప ఆధార్ కేంద్రానికి వెళ్లి రు.50/-ల రుసుము చెల్లించి అపార్ ఐడి జనరేట్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆధార్ అప్డేట్ గాని పిల్లలందరి చేత సంబదిత కళాశాలల ప్రిన్సిపాల్ లచే ఆధార్ జనరేట్ చేయించుకొని అపార్ ఐడి రిజిస్ట్రేషన్ చేయించేలా ఆదేశాలు జారీ చేయాలని డివిఈఓ, డీఈఓ లను కలెక్టర్ సూచించారు.

అలాగే 1962 ప్రభుత్వ మరియు ప్రవేట్ పాఠశాలల్లో చదువుతున్న 3,30,135 మంది విద్యార్థులలో 2,72,193 మందికి అపార్ ఐడి పూర్తయిందని, మిగిలిన 57,942 మందికి అపార్ ఐడీలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో 40,798 మంది చిన్నారులలో 24,936 మందికి అపార్ ఐడి పూర్తి కాగా, ఇంకా 15,894 మందికి ఐడీలు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. పెండింగ్లో ఉన్న మొత్తం 87,679 అపార్ ఐడీ రిజిస్ట్రేషన్ లను వేగవంతంగా పూర్తి చేసేందుకు డిఈఓ, డివిఈఓ, ఐసిడిఎస్ పిడిలు పూర్తి స్థాయిలో దృష్టి సారించి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. బర్త్ సర్టిఫికెట్ లేని పక్షంలో సంబదిత ఆర్డీఓల దగ్గర లేట్ బర్త్ రిజిస్ట్రేషన్ అప్లై చేసుకొని బర్త్ సర్టిఫికెట్ పొంది ఆధార్ కార్డ్ జనరేట్ చేయించుకుని అపార్ ఐడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఈఓ జనార్దన్ రెడ్డి, డివిఈఓ శంకర్ నాయక్, ఐసిడిఎస్ పిడీ లీలావతి, జీఎస్డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగకి ఊరికెళ్తున్నారా ఇల్లు భద్రం

ఆళ్లగడ్డ డీఎస్పీ గారి సూచనలు.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలని ఆళ్లగడ్డ డీయస్పీ గారు ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు భాధ్యతగా పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.?సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది.

తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప, పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 112 కు కాల్ చేయండి. బస్సులలో ప్రయాణం చేసే సమయంలో కూడా మీ విలువైన వస్తువులను మీ నుండి దూరంగా ఉంచటం వంటి అజాగ్రత్తగా ఉండకుండా అప్రమత్తంగా ఉండండి.దసరా నవరాత్రుల సందర్భంగా దేవాలయాలకు దర్శనానికి వెళ్లే భక్తులు ముఖ్యంగా మహిళలు మీ యొక్క విలువైన ఆభరణాల పట్ల జాగ్రత్త వహించండి. అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వంటనే దగ్గర లో ఉన్న పోలీసులకు లేదా డయల్ 112 కు సమాచారం ఇవ్వండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని ఆళ్లగడ్డ డీయస్పీ గారు తెలిపారు.

# పిడుగురాళ్లలో జిఎస్టి అవగాహన ర్యాలీ

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 27 :**



జిఎస్టి 2.0 కేంద్ర ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం పిడుగురాళ్ల పట్టణంలోని18 వ వార్డులో జిఎస్టి అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి మద్దాల సుబ్బయ్య, కన్వీనర్ రమణ, సచివాలయ సిబ్బంది, మరియు ముఖ్య నాయకులు మరియు వార్డు ప్రజలు పాల్గొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# జిల్లా ఎస్పీ సునీల్ షెరన్ ఆదేశాలతో రుద్రవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్రీనిపల్లె గ్రామంలో పల్లెనిద్ర

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డిఎస్పి .ప్రమోద్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో రాత్రి బస , పల్లె నిద్ర ,కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రుద్రవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్రేణి పల్లి గ్రామం నందు రుద్రవరం సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ గారి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి గ్రామ పరిస్థితులను పై ఆరాదీశారు ప్రస్తుత పరిస్థితులపై గ్రామ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు,

రోడ్డు ప్రమాదాలు, బాలబాలికల పై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు, సైబర్ మోసాల బారిన పడకూడదని, గంజాయి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జరిగే అనార్థాల గురించి తెలియజేశారు. అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని మోసపూరిత ఏపీకే ఫైల్ పై ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు వివరించారు.

రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేశారు.గ్రామాలలో ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాద్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాద్యతగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

ఏదైనా ఆపదలో ఉంటే పోలీసు సహాయం కొరకు 112 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి లేదా 9121101171 నంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చునని రుద్రవరం సబ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

# ఈవీఎం గోదాములను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం టేక్కే మార్కెట్ యార్డ్లోని ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. గోదాముల వద్ద వేసిన సీళ్లను కలెక్టర్ వారి సమక్షంలో పరిశీలించగా, ఈవీఎంల భద్రతా ప్రమాణాలు, రక్షణ చర్యలు సక్రమంగా ఉన్నాయో లేదో ఆమె సమీక్షించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేసి తనిఖీలను అధికారికంగా నమోదు చేశారు. ఈవీఎంల గోదాముల వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ గార్డులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం భద్రతా ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆమె ప్రత్యేకంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, తాసిల్దార్ సత్య శ్రీనివాసులు, ఎలక్షన్ డిటి మనోహర్, రాజకీయ పార్టీల తరపున కాంగ్రెస్ నుండి సయ్యద్ రియాజ్ బాషా, వైఎస్సార్సీపీ నుండి సాయిరాం రెడ్డి, టిడిపి నుండి శివరామిరెడ్డి, సిపిఎం నుండి నరసింహులు, బిజెపి నుండి కసెట్టి చంద్రశేఖర్ హాజరై పర్యవేక్షణలో పాల్గొన్నారు.

ఉదయం న్యూస్



## సికింద్రాబాద్ లో 22 కోట్ల 32 లక్షల రూపాయల వ్యయంతో 5 బ్లాక్ లుగా నిర్మించిన 288 డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రాజెక్టు ను ప్రారంభించిన



**సికింద్రాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

తిరుమలగిరి పరిధిలో గాంధీ నగర్ లో 47 మంది లబ్ధిదారులు ,శ్రీరామ్ నగర్ లో 9 మంది లబ్ధిదారులు, సికింద్రాబాద్ పరిధిలో నారాయణ జోపిడి వద్ద 288 డబుల్ బెడ్ రూం ఇళ్ల పట్టాల పంపిణీ.
మొత్తం 344 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాలు పంపిణీ చేసిన మంత్రులు..
ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ ,డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కంటోన్మెంట్ బోర్డు మెంబర్ నర్మదా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హౌసింగ్ పీడీ గౌతం, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన,ఇతర ముఖ్య నేతలు, అధికారులు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.మా ప్రభుత్వం రాజకీయాలు ఉండవు గతంలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూం నిధుల కొరత తో పెండింగ్ లో ఉంటే మా ప్రభుత్వం నిధులు కేటాయించి డబుల్ బెడ్ రూం ఇళ్ల ను పూర్తి చేసింది. వారు గృహ ప్రవేశం చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు.
గత 10 సంవత్సరాల్లో డబుల్ బెడ్ రూం లు ఇవ్వలేదు ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూశారు.
ప్రజా పాలన ప్రభుత్వం లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. గ్రామాల్లో పెద్ద ఎత్తున పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు జరుగుతున్నాయి
హైదరాబాద్ లో ఇళ్ల నిర్మాణం ఎలా చేపట్టాలనే దానిపై ముఖ్యమంత్రి హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా నేను ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చర్చిస్తున్నాం. వారు నివసించే ప్రాంతంలోనే ఇళ్లు నిర్మించాలనే ప్రణాళికలు వేస్తున్నాం. పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి కంటోన్మెంట్ స్థలాలు ఇస్తే పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం.హైదరాబాద్ లో స్లమ్స్ ,గుడిసెలు ఇల్లు లేని వారికి అక్కడ ఉన్న స్థలాలు ఇస్తే మొదటి ప్రాధాన్యత కల్పించి ఇల్లు నిర్మిస్తాం.ఇందిరమ్మ ఇళ్లతో పాటు కొత్తగా రేషన్ కార్డులు ఇస్తున్నాంగత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేవు.హైదరాబాద్ లో 60 వేల రేషన్ కార్డులు పంపిణీ చేశాంప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పునసన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.200 యూనిట్ల ఉచిత విద్యుత్.500 కి గ్యాస్ అందిస్తున్నాం.నారాయణ జోపిడి వద్ద ఏర్పాటు అయిన డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలని ఆదర్శం కావాలి.

## బీసీ రిజర్వేషన్ ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జీవో విడుదల చేయడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శనివారం హైదరాబాద్ బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు కమిటీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం వివిధ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ అధ్యక్షులు పాల్గొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జీవో జారీ చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగానే ఈ జీవ విడుదల అయ్యింది అని అన్నారు. రాబోయే రోజుల్లో బీసీలకు అన్ని రంగాల్లో ప్రభుత్వం సమితి స్థానం కల్పించాలని అన్నారు. రాజ్యాధికారం లక్ష్యంగా బీసీలు ఐక్యతతో ముందుకు సాగాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షుడు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి, రావినూతల ఇందిరా, గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వరరావు, గ్రామ యూత్ అధ్యక్షులు చేకూరి అశోక్ గౌడ్, కొట్టు శేఖర్ వార్డు అధ్యక్షులు హనీఫ్, శెట్టి శ్రీనివాస్, బండి నాగేశ్వరరావు, కంచర్లకుంట్ల లలిత, కంబాల సీతమ్మ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్ సిహెచ్ కుషాల్కర్



**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన బాపూజీ అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడు, దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని, అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిగా నిలిచారని, అణగారిన వర్గాల హకుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్ప మహనీయుడని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ మొగిలి, సూపరిండెంట్లు ఫయాజుద్దీన్, వెంకటేశ్వరరావు, ఎస్బి ఎస్ఐలు మహేష్, బాలకృష్ణ, ఎస్బి ఏఎస్ఐ పద్మారావు, మరియు కార్యాలయ అధికారులు సిబ్బంది పుష్పగుచ్ఛాలు వేసి నివాళులర్పించారు.

## ఐదు లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ.




**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు నేలటూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు ఐదు లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి . ఈ కార్యక్రమంలో మన్యం నాగేశ్వరరెడ్డి, పూజా శివ , మేకల సుధాకర్, స్థానిక నాయకులు నేలటూరి రవిశంకర్ రెడ్డి, నేలటూరు శివారెడ్డి, సన్నపూరి శీను,లింగందిన్నె ఓబుల్ రెడ్డి , మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనోజ్ కుమార్ తో సహా స్థానిక టిడిపినాయకులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూమిరెడ్డి సుబ్బిరెడ్డి ఆత్మహత్య కారణమైన నిందితులను అరెస్టు చేయకపోవడం వెనుక ఉన్న మర్మం ఏమి...

**అధికారులు సమాధానం చెప్పాలి...అఖిలపక్షం డిమాండ్**

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




సుబ్బిరెడ్డి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టి ఆయన ఆత్మహత్యకు కారణమైన నిందితులు లెక్కల రమణారెడ్డి మరికొందరుని అరెస్టు చేయకపోవడం వెనక ఉన్న మర్మం ఏమిటని, కడప నగరం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏపీ వెతూవాదుల సంఘం జిల్లా కార్యదర్శి సి ఆర్ వి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం నాయకులు పోలీసు యంత్రాంగాన్ని ప్రశ్నించారు.
ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుల సత్తార్ సిపిఐ( %మీా%) జిల్లా కార్యదర్శి ఓబయ్య మాట్లాడుతూ
బ్రహ్మంగారి మఠం మండలం లింగాలదిన్నె పల్లె గ్రామంలోని భూమిరెడ్డి సుబ్బిరెడ్డి ని వేధించి ఆత్మహత్య చేసుకునేలాగా చేసిన నిందితులను కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని భీమటం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి అలాగే ఈ విషయాన్ని మైదుకూరు సిఐ దృష్టికి తీసుకెళ్లి పేద రైతు భూమిరెడ్డి సుబ్బిరెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని అఖిలపక్ష నాయకులు కలిసిన వారు చర్య తీసుకోపోవడంతో ఇదే విషయాన్ని అప్పటి ఎస్పీ గారిని కలిసి వినతి పత్రం ఇచ్చినా కూడా ఇప్పటికి 50 రోజులు అవుతున్న ఇంతవరకు వారిని అరెస్టు చేయకపోవడం, వారి పై చర్యలు తీసుకోకపోవడం వెనకాల ఉన్న మర్మం ఏమిటని వారు ప్రశ్నించారు నిందితులకు రాజకీయ, పలుకుబడి,ఆర్థిక బలం ఉంది కాబట్టి సుబ్బి రెడ్డి కుటుంబానికి అన్యాయం జరిగిందని పోలీసులు నిందితులకు మద్దతుగా నిలిచి భూమిరెడ్డి సుబ్బిరెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అన్యాయం చేస్తున్నారని ఒక సాధారణ పేద రైతు చనిపోతే కనీసం ఏం జరిగింది అని రెవిన్యూ అధికారులు గాని పోలీసులు గాని విచారించి ప్రభుత్వానికి నివేదిక ఎందుకు పంపలేదని వారు ప్రశ్నించారు. సుబ్బిరెడ్డి వారి కుమారుడి మరణంతో వారి కుటుంబం ఆడవాళ్ళందరూ ఏ దిక్కు లేక రోడ్డుమీద అనాధలుగా మిగిలారని తెలిపారు. ఇంత జరిగినా కూడా స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఆ కుటుంబాన్ని పరామర్శించకపోవడం ఆ పేద కుటుంబానికి సహాయం చేయకపోవడం దుర్మార్గమని తెలిపారు. ఎమ్మెల్యే అండ తో ఇన్ని అరాచకాలు చేశారని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. భూమిరెడ్డి సుబ్బిరెడ్డి ఆత్మహత్యకు కారకులైన లెక్కల రమణారెడ్డి మిగతా వారిపై చర్యలు తీసుకొని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని లేకుంటే అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ఆధ్వర్యంలోకడప కలెక్టరేట్ వేదికగా నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశం లో చేనేత అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున,ఎస్సీ ఎస్టీ వుమెన్ రేట్స్ ఫోరం రాయలసీమ కన్వీనర్ జీవీ రమణ, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి మధు, వైఎస్ఆర్సిపి రైతు సంఘం నగర అధ్యక్షులు అశోక్ రెడ్డి, లోక్ స త్తా జిల్లా కార్యదర్శి దేవర కృష్ణ ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా కార్యదర్శి అంజి ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులేసు ఆర్ ఎస్ యు నగర అధ్యక్షులు గురు మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## అతివృష్టి కారణంగా దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి..

**నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలి..**

**దేవనకొండలో సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులతో ధర్నా..**

**ఉదయం న్యూస్: దేవనకొండ సెప్టెంబర్ 27**

అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు వై.కండప్ప, సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ ఆధ్వర్యంలో రైతులతో కలిసి దేవనకొండ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఉల్లి, పత్తి, కందులు, ఆముదము, టమోటా తదితర పంటలు సాగు చేస్తే అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. దాదాపు ఒక ఎకరాకు 60వేల నుండి 90 వేల వరకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలని కోరారు. మండల రైతాంగం అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయారని ప్రతి రైతుకు పరిహారంగా ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘం నాయకులు హరిశ్చంద్ర, కృష్ణ, వీరంజి, రవి, అనుమప్ప, వీరస్వామి, కోమేష్, భాస్కర్,మాబాష,రషీద్,రంగడు, శ్రీనివాసులు,కోదండ,రంగస్వామి, రఫీ,దుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడు మండల తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాల కమిటీ అధ్యక్షుల ఎన్నిక : మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి. రవీంద్రారెడ్డి

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

నంద్యాల పార్లమెంటు ఇంఛార్జి శ్రీ శివానంద రెడ్డి సార్ గారి, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జీ గౌరు వెంకట రెడ్డి అన్న గారి, మరియు నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ గిత్త జయసూర్య గారి ఆదేశాల మేరకు పాములపాడు మండల తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాల కమిటీల అధ్యక్షులను ప్రకటించడమైనది

1. ఎస్సీ సెల్ అధ్యక్షులు : లింగాల నాగరాజు (మిట్టకందాల)
2. బీసీ సెల్ అధ్యక్షులు : కంభం మోహన్ గౌడ్ (వేంపెంట)
3. ఎస్టీ సెల్ అధ్యక్షులు : సోమల్ నాయక్ (గుండాల నట్టు, వేంపెంట)
4. తెలుగు మహిళ అధ్యక్షురాలు : తెలుగు గంగమ్మ (ఎర్రగూడూరు)
5. తెలుగు రైతు అధ్యక్షులు : గజ్జల భాస్కర్ రెడ్డి (బానకచర్ల)
6. %ఌచీఖజ% అధ్యక్షులు : జడల నాగరాజు (రుద్రవరం)
7. తెలుగు సాంస్కృతిక అధ్యక్షులు : వినోద్ కుమార్ (బుద్దనగర్, మిట్టకందాల)
8. మైనారిటీ సెల్ అధ్యక్షులు : మాలిక్ భాష (మద్దూరు)

నూతనంగా మండల అనుబంధ విభాగాల అధ్యక్షులుగా నియమితులైన వారందరికీ నా అభినందనలు మండలంలో మీరందరూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి రవీంద్రారెడ్డి రెడ్డి పత్రికా ప్రకటనలో తెలియజేయడం జరిగింది

## ఎందుకు కుక్కల దాడిలో 34 మేక పిల్లల మృతి, రెండు లక్షలు నష్టం .

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారి మఠం మండలం జౌకుపల్లి గ్రామంలో కుక్కల దాడిలో 34 మేక పిల్లలు మృతి చెందాయని బాధితుడు మేకల కాపరి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు..శుక్రవారం అర్ధరాత్రి వీధి కుక్కల గుంపు మేకల మందపై దాడి చేసి చంపినట్టు బాధితుడు ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు..మేకల విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందని స్థానికులు తెలిపారు..కుక్కల దాడిలో తీవ్రంగా నష్టపోయిన తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న మేకల కాపరి ప్రసాద్ విజ్ఞప్తి చేస్తున్నారు.

## నూతన రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ స్మార్ట్ కార్డులను అధికారులు ,ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు తుగ్గలి విఆర్ఓ నవీద్ పటేల్,మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్, మైనారిటీ నాయకులు అల్లా బకాష్ లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దకు వచ్చి ప్రతి ఒక్క లబ్ధిదారులకు నూతన స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తారని వారు తెలియజేశారు.నూతన స్మార్ట్ రేషన్ కార్డు పై కుటుంబ సభ్యుల జాబితా,క్యూఆర్ కోడ్ పొందపరచి ఉంటుందని వారు లబ్ధిదారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీలర్ షేక్షావలి,హయత్ భాష,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లి ప్రభుత్వ ఐటిఐలో అధునాతన సాంకేతిక కేంద్ర ఏటీసీ

**ప్రారంభోత్సవ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి పాల్గొన్నారు.**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ముందుగా హైదరాబాద్ లోని మల్లేపల్లి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మొత్తం 65 అధునాతన సాంకేతిక కేంద్రాలను మంత్రులతో కలిసి వర్చువల్ గా ప్రారంబించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
జీవితంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలి. లక్ష్యం కోసం ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలి. వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మారుతున్న కాలం తో సాంకేతిక నైపుణ్యం అలవర్చుకోవాలి. ప్రభుత్వం విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను బహిర్గతం చేసి వారికి ఉపాధి అవకాశాలు అందించడం కోసం అధునాతన సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ఐటిఐ లలో కొత్త కొత్త కోర్సులు చేర్చి శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు ఉపాధి అందించేలా రూపొందించడం జరిగిందని ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణతో తక్షిణ ఉపాదితో పాటు పై చదువులు సైతం చేసుకోవచ్చనీ విద్యార్థులకు సూచించారు.అనంతరం చెక్కపై మిషన్ ద్వారా బొమ్మలు చేసే విధానాన్ని పరిశీలించి చెక్కతో విద్యార్థులు చేసిన పలు పరికరాల ను పరిశీలించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ రమణ, టిజిఐఐసి, మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరుల పాల్గొన్నారు.

## వెంకటాద్రి స్వామికి ఘనంగా స్వాగతం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



శ్రీ దేవి శరన్నవరాత్రుల దసరా ఉత్సవాల లో భాగంగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శనానికి బ్రహ్మంగారిమఠం దేవస్థానం పూర్వపు పీఠాధిపతి జేష్ట కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి వారి ధర్మపత్ని ఉమాదేవిలకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు, మరియు అధ్యక్షులు వెంకటసురేష్ బాబు దంపతులు,కార్యదర్శి సుంకు సురేష్ బాబు, ముచ్చర్ల శేషయ్య, ముచ్చర్ల సత్యనారాయణ, వెంకటాద్రి స్వామి దంపతులకు శాలువా కప్పి పూలమాలతో సత్కరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య మహిళలు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వస్ట్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



స్వస్ట్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 27/09/25 నాడు చాగలమర్రి గ్రామం లోని చాగలమర్రి-3 పరిధి లో %RCM% స్కూల్ నందు కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సురేంద్ర బాబు అధ్వర్యం లో కార్యక్రమం జరిగింది ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమం ఉద్దేశం మరియు ప్రాముఖ్యత గురించి వివరించడము జరిగింది మరియు వచ్చిన వారికి అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది మరి ముక్యం గా స్త్రీలకు రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ వివరించి అనుమానితూలకు పరీక్షలు చేయడం జరిగింది .. ఈ కార్యక్రమంలో మరియు ఆశ కార్యకర్తలు సరళ, పుష్పాలత, ఆదిలక్ష్మి, ముని, శాంతకుమారి, లక్షమ్మ పాల్గొన్నారు

# రాజకీయ విలువలు లేని నేతలు !

రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్‌కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్లు సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియకపోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్ధాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకోవడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తన హయాంలో జరిగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్ధాంత భావజాలాన్ని కలిగి ఉండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహా యింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్ఎస్‌లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్ధత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచానాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు బఆర్ఎస్‌లో చేరగా దానిని బిఆర్ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. ఇలా చేయడంలో కేవలం స్వార్థ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు.అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటున్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉన్నారు. ఏ పార్టీకి కూడా సిద్ధాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అధికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్ధత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది. చివరకు సుప్రీంకోర్టు బాల్‌ను స్పీకర్ కోర్టులో వేసింది. పార్టీ వీడిని వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చి, విచారణ చేశారు. తామంతా బిఆర్ఎస్‌లోనే ఉన్నామని అంటున్నారు. ఇక ఎపిలోనూ జగన్‌కు వీరవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతు న్నారు.

అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్ధాంతాలు, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయింపుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్ధాంతం. దీనికి ఎక్కడో ఒకచోట తెరపడాలి. పార్టీ ఫిరాయింపులు, అవకాశవాద రాజకీయాలపై ప్రజలు నిలదీయడం అలవాటు చేసుకోవాలి.



# విమర్శలతో పాపాలను కడక్కోలేరు

## ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్

బిఆర్ఎస్ విమర్శలు కోటలు దాటుతున్నాయి. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కెటిఆర్ చేస్తున్న విమర్శలు గురివింద సామెతను గుర్తు చేస్తున్నాయి. బంగారు తెలంగాణ జరిగివుంటే ఇన్ని సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలి. ఇకపోతే కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని దృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకున్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మాండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందేరాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీయాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగుండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్ఎస్ నేతలు తెలుసుకోవాలి. కవిత పార్టీ నుంచి వెళ్లడానికి, ఆమె చేస్తున్న విమర్శలకు ముందు సమాధానం చెప్పాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు.

# ఆర్థిక వృద్ధిపై మొండి బకాయిలదెబ్బ

## ఎగవేత దారుల్లో కనిపించని భయం

## సామాన్య ఖాతాదారులే బలిపశువులు



ముంబయి: పెద్దలు ఎగవేసిన మొత్తాల కారణంగా సామాన్యులకు గుదిబండగా మారింది. సామాన్యులు రూపాయి బాకీ ఉన్నా ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకర్లు పెద్దల అప్పులపై నోరు మెదపడం లేదు. మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. కొన్ని కేసుల్లో రుణగ్రహీతలను వదిలి బ్యాక్ అధికారులను బాధ్యులను చేస్తున్నారు.అక్రమ రుణాలకు సహకరించిన బ్యాంక్ అధికారులు మాత్రం ఊచలు లెక్కిస్తున్నారు. ఇలాంటి వారి భరతం పట్టే ఉపాయాలు ఆలోచించడం లేదు. తాజాగా బ్యాంకుల్లో దోపిడీ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాకట్టు బంగారాన్ని మాయం చేస్తున్నారు. నకిలీ బంగారంతో రుణాలు ఇప్పిస్తున్నారు. బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నగదను మార్చేస్తున్నారు. ఇవి కొత్త తరహా మోసాలు బయట పడుతున్నాయి. సామాన్యుల రుణాల విషయంలో ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకులు పెద్దల విషయంలో మిన్నకుంటున్నారు. ఇకపోతే ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తతమని ప్రజలు భావిస్తున్నారు. మరోవైపు పాతబకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండి బకాయిదారుల పేర్లను వెల్లడించాలని గతంలో సుప్రీం ఆదేశించినా ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండి బకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగుతోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపుగా రూ.2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాబై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్తితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ.4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ.8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించామని క్రిసిల్ రేటింగ్స్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిలితమయ్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నిర్వహణ వ్యయం పెరగడం, ప్రాజెక్టులకు తగు సమయంలో అనుమతులు లభించకపోవడం తదితర పరిణామాలు కంపెనీల చెల్లింపులపై ఒత్తిడిని పెంచాయి. ఇప్పటికే బ్యాంకులు మొండి బాకీల కింద కేటాయింపులు చేశాయని క్రిసిల్ రిపోర్టులో పేర్కొంది. తాజాగా మరో 20 శాతం పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నష్టాలను తట్టుకోవడానికి బ్యాంకులకు సరిపడ మూలధనం అవసరం ఉంటుంది.

# నిష్కామక కర్మ !

తిరుమల: యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమై పోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేమీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి.

# సీమ సమస్యలపై నాన్చివేత

## వెనకబాటుకు అందరూ బాధ్యులే




కడప:సీమ ప్రజల కష్టాల కన్నీళ్లు ఈనాటివి కావు. పాలకవర్గాల దగా చరిత్రా ఇప్పటిది కాదు. నాటి పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాల అమలుతో మొదలుపెడితే, నిన్న మొన్నటి రాష్ట్ర విభజన ప్రహసనం వరకు సీమ జిల్లాలకు పాలకులు రిక్తహస్తాలనే చూపించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రకటన కొంత ఊరటనిచ్చేదే అయినా..సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. అదే సీమ వెనకబాటును పారదోలుతుందని ఇక్కడి వారు అంటున్నారు. పలువురు నేతలు ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించినా, ముఖ్య మంత్రులను, కేంద్ర మంత్రులను అందించినా సీమ ముఖచిత్రం మారడంలేదు. రాష్ట్ర విభజన తరువాతైనా తమ కష్టాలు తీరుతాయని, నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లభిస్తుందని భావించిన ప్రజానీకానికి తీవ్ర నిరాశనే మిగిల్చింది. గత ఐదేళ్ల జగన్ పాలనలోనూ ఎలాంటి పురోగతి కనిపించలేదు. రాయలసీమలో వెనకబాటు నిర్మూలనకు గత ఐదేళ్లలో తీసుకున్న చర్యలు శూన్యం. పాలకుల వైఖరి కారణంగా నిరసన గళాలు వినిపస్తున్నాయి. విభజన తరవాత కూడా సీమకు న్యాయం జరగడం లేదన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. రాష్ట్ర జనాభాలో 30 శాతం, విస్తీర్ణంలో 40 శాతం ఉన్న సీమపై నిరసనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా సాగునీటి, పారిశ్రామిక రంగం పురోగమించక పోవడం వల్ల నిరుద్యోగ యువతలో ఆందోళన పెరుగుతోంది. చంద్రబాబు, జగన్ సిఎంలుగా ఉన్నా సీమకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. అయితే గతంతో పోలిస్తే ఇప్పుడు సీమకోసం కొంత ప్రత్యేక శ్రద్ధ కనిపిస్తోంది. సిఎం చంద్రబాబు సీమలో పరిశ్రమల కోసం కృషి చేస్తున్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ హయాంలో కడప ఉక్కు ఫ్యాక్టరీకి దిక్కు లేకుండా పోయింది. ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. నీటి వనరులకు మోక్షం దక్కడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతను తాను దత్తత తీసుకున్నానని ప్రకటించిన సిఎం చంద్రబాబు, విభజన తరవాత కూడా అనంతపై ప్రత్యేక దృష్టి పెట్టానని చెప్పినా పెద్దగా ఫలితం కనిపించ లేదు. ఒకప్పటి రతనాల సీమ ఇప్పుడు నిత్య దుర్భిక్ష సీమగా మారడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్న నిరసనలు వినిపిస్తున్నాయి. ప్రాధాన్యత సంగతి అటు ఉంచి విభజన సమయంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి అంటూ ఇచ్చిన హామీ అమలుకూ దిక్కులేని స్థితి ఏర్పడింది. పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు ఎప్పుడు కార్యరూపం లోకి వస్తాయో అంతుపట్టకుండా మారింది. ఎన్నికలప్పుడు పాలక వర్గాలు అరచేతిలో చూపించే స్వర్గం సామాన్య ప్రజానీకానికి ఎండమావి గానే మిగిలిపోయింది. ఊరించే నీటి ప్రాజెక్టులు ఏళ్ల తరబడి సాగుతూనే ఉన్నాయి. ప్రత్యేక ప్యాకేజీలు, అభివృద్ధి పథకాలు కాగితాలకే పరిమిత మయ్యాయి. రైతుల కడగండ్లకు అంతులేకుండా పోతోంది. ఉన్న ఊరిలో పనులు లేక, బతకడానికి మరో మార్గం లేక వలసపోతున్న వ్యథా భరిత దృశ్యాలు సీమ జిల్లాల్లో అడుగడుగునా కనిపిస్తున్నాయి. అనంత,కడప తదితర జిల్లాల నుంచి వేలాదిగా కూలీ పనులకు వసలపోతూనే ఉన్నారు.నిర్లక్ష్యంపై అడపాదడపా వామపక్షాలు ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అప్పుడెప్పుడో ప్రారంభమైన హంద్రీ-నీవా, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుల ఫలితాలు ప్రజలకు ఎప్పుడందు తాయో తెలియని స్థితి. ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసిన ఈ ప్రాజెక్టులపై మరికొంత శ్రద్ధ చూపిస్తే కొంతమేరకైనా సీమ ప్రజల జలార్తి తీరే అవకాశం ఉంది. తక్షణ ప్రాధాన్యత ఉన్న వీటిని విస్మరించారు. హడావిడిగా నిధులు కేటాయించడం పాలకుల హ్రస్వ దృష్టికి, స్వార్థ ప్రయోజనాలకు నిదర్శనంగా భావించాలి. తుంగభద్ర హెచ్ఎల్‌సి, పెన్నా- అహోబిలం, తెలుగుగంగ ప్రాజెక్టుల పట్ల వీరిది చిన్నచూపే. సీమలో ప్రవహించే చిన్నాచితకా వాగులు, వంకల్లోని నీటిని సద్వినియోగం చేయాలన్న ఆలోచనగానీ, అటువంటి ప్రతిపాదనలు గానీ రాష్ట్ర సర్కారు చేయడం లేదు.



# షారూక్ ఖాన్‌పై పరువునష్టం కేసు



మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ సమీర్ వాంఖడే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో పాటు నటుడు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. బాలీవుడ్ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు.

సమీర్ వాంఖడే, ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది. 2021, అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్, మున్మున్ దమేచాను అరెస్టు చేసింది. నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు. ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశాడు. ఆర్యన్ ఖాన్25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు. ఆ తర్వాత బెయిల్ దొరికింది. 2022, మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు. నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.

# సమంత వాచ్ ధర అంత ఉంటుందా..?



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్డ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మాండ్" లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది. ఇకపోతే సమంత-రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

# జయం రవికి మరో షాక్

## ఇంటిని వేలం వేయనున్న బ్యాంకు



తమిళ నటుడు జయం రవి(రవి మోహన్) మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇప్పటికే తన భర్య ఆర్తితో విడాకుల వివాదం కోర్టులో నడుస్తుండగా.. తాజాగా అతడి ఇల్లు వివాదంలో చిక్కుకుంది. చెన్నైలోని ఇంజంబక్కంలో ఉన్న ఆయన ఇంటిని వేలం వేయడానికి బ్యాంకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ ఇంటికి సంబంధించి జయం రవి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో ప్రైవేటు బ్యాంక్ అధికారులు ఆయన ఇంటికి వేలం నోటీసులను అంటించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్త కోలీవుడ్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. జయం రవి తన ఇంటి కోసం ఒక ప్రైవేటు బ్యాంక్ నుంచి పెద్ద మొత్తంలో గృహ రుణం తీసుకున్నట్లు సమాచారం. ఈ రుణానికి సంబంధించిన నెలవారీ ఈఎంఐలను ఆయన చెల్లించకపోవడంతో వడ్డీతో కలిపి సుమారు రూ.7.60 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినట్లు బ్యాంకు జారీ చేసిన నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు.





# ఓజీ షోలో విషాదం

**స్పీకర్స్ పడిపోవడంతో వ్యక్తికి గాయాలు**

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల సందర్భంగా భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓజీ సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల కోలాహలం కారణంగా థియేటర్‌లోని భారీ సౌండ్ స్పీకర్లు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అభిమానులకు తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. ఓజీ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ హంగామా సృష్టించారు. అయితే ఈ క్రమంలోనే థియేటర్‌లోని గోడకు అమర్చిన భారీ సౌండ్ సిస్టమ్ స్పీకర్లు కిందపడినట్లు సమాచారం. ఇక స్పీకర్లు నేరుగా కింద ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాదానికి అసలు కారణం థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని అభిమానులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. థియేటర్లో ఉన్న సామర్థ్యం కంటే దాదాపు 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి అనుమతించారని అభిమానులు మండిపడుతున్నారు. అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడిన థియేటర్ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# వడ చెన్నై 2పై క్లారిటీ ఇచ్చిన ధనుష్

ధనుష్-వెట్రిమారన్ కాంబినేషన్ అంటే వెంటనే గుర్తొచ్చే సినిమా వడ చెన్నై. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో 2018లో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ ఇద్దరు మరోసారి సీక్వెల్ ప్రాజెక్ట్ వడ చెన్నై 2 తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. శింబుతో చేయబోతున్న సినిమా త్వరలోనే మొదలవుతుందని.. ఈ మూవీ పూర్తవగానే వడ చెన్నై 2ను సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్టు వెట్రిమారన్ క్లారిటీ కూడా గతంలో ఇచ్చాడు. తాజాగా ధనుష్ అధికారికంగా వడ చెన్నై 2 సినిమా గురించి ప్రకటించి అభిమానుల్లో నెలకొన్న డైలమాకు చెక్ పెట్టాడు. ప్రస్తుతం ఇడ్లీ కడై ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు ధనుష్. ప్రమోషనల్ ఈవెంట్‌లో సీక్వెల్ గురించి ధనుష్ మాట్లాడుతూ.. వడ చెన్నై 2 షూటింగ్ 2026లో మొదలవుతుంది. ఈ మూవీని 2027లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని చెప్పాడు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న వడ చెన్నై 2పై తమ ఫేవరేట్ స్టార్ యాక్టర్ నుంచే స్పష్టత ఇవ్వడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# ఏ సర్టిఫికెట్ సినిమాకు పిల్లాడితో ఎమ్మెల్యే మాధవి పలువురు నెటిజన్ల విమర్శలు




పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన ఓజీ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీంతో 18 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు మాత్రమే ఓజీ సినిమా చూడడానికి వీలు ఉంది. అయితే సెన్సార్ ఇచ్చిన నిబంధనలను పక్కనపెట్టి.. ఈ సినిమాకు పిల్లలను అనుమతించినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ సినిమాకు జనసేన ఎమ్మెల్యే మాధవి లోకం వెళ్లగా.. అక్కడ సినిమా చూసిన అనంతరం ఓజీ చూశాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. అయితే ఈ పోస్ట్‌లో ఒక చిన్నపిల్లవాడు కనిపిస్తున్నాడు. దీంతో సెన్సార్ ఏ సర్టిఫికెట్ ఇచ్చిన సినిమాకు పిల్లలను ఎలా అనుమతించారంటూ అటు థియేటర్ యాజమాన్యంతో పాటు ఇటు జనసేన ఎమ్మెల్యే మాధవిని నెటిజన్లు విమర్శిస్తున్నారు. కొందరూ అయితే పిల్లలను ఏ రేటింగ్ సినిమాకు తీసుకురాకుడదని తెలియదు. నువ్వు ఒక ఎమ్మెల్యే అంటూ కామెంట్లు పెడుతున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,